ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -169 | పేజీలు - 8 | వెల - 03/- | శుక్రవారం 26 సెప్టెంబర్ 2025


# ఏటా డీఎస్సీ







## మెగా డీఎస్సీ విజేతలకు నియామకపత్రాలు అందించిన సీఎం చంద్రబాబు

- మెగా డీఎస్సీని సాధించి చూపాం
- ఇక ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం
- -అభ్యర్థులకు నియామక పత్రాలు అందించిన బాబు
- సచివాలయం సమీపంలో ఓ వేడుకలా కార్యక్రమం
- 150 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేసిన మంత్రి లోకేశ్ బృందానికి అభినందనలు

అమరావతి, **సెప్టెంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్)**
మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు.. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు- చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 150 రోజుల్లోనే డీఎస్సీ పూర్తి చేసిన.. విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను అభినందించారు.



మిగతా 2లో.

# చిరంజీవి గట్టిగా అడిగితే జగన్ దిగొచ్చాడా?...

- అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేసిన బాలకృష్ణ
- జగన్ హయాంలో సినీ ప్రముఖులకు తీవ్ర అవమానం జరిగిందన్న బాలకృష్ణ
- ఆనాడు ఎవరూ గట్టిగా ప్రశ్నించలేకపోయారని వ్యాఖ్య
- జగన్‌తో భేటీకి నాకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదని వెల్లడి



2లో.

# తప్పు చేయను.. చేసేవారిని వదలను

## అసెంబ్లీలో శాంతిభద్రతలపై చర్చలో సిఎం చంద్రబాబు

- రాజకీయ ముసుగులో నేరాలు సహించేది లేదు
- గత ప్రభుత్వ హయాంలో అందరూ బాధితులే
- తనతో సహా అందరిపైనా రకరకాల కేసులతో వేధింపులు
- వైకాపా అరాచకానికి పరాకాష్టగా నాటి పాలన
- సింగపూర్ వారిని కూడా బెరించిన ఘనులు
- రాష్ట్రం నుంచి పరిశ్రమను తరలించిన గల్లా జయదేవ్
- రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణకు పెద్దపీట



2లో.

# నా చొరవతోనే సమస్యలు పరిష్కారం



2లో.

- పరిశ్రమ సమస్యలు వివరించేందుకే భేటీ
- కొవిడ్ కారణంగా ఐదుగురికే అనుమతి అని జగన్ అన్నారని గుర్తుచేశారు
- బాలకృష్ణ ఫోన్‌లో అందుబాటులోకి రాలేదని వివరణ
- అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై చిరంజీవి క్లారిటీ

# తెలంగాణ ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో

- తప్పుకున్న ఎల్ అండ్ టీ!
- ఎల్ అండ్ టీకి ఉన్న రూ. 13 వేల కోట్ల అప్పును టేకోవర్ చేయనున్న ప్రభుత్వం
- ఎల్ అండ్ టీకి రూ. 2,100 కోట్లు చెల్లించేందుకు సిద్ధమైన ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టును తన ఆధీనంలోకి తీసుకోనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్ అండ్ టీ సీఎండీ మధ్య అంగీకారం కుదిరింది



మిగతా 2లో.

# తిరుమలలో మరో ఆధునిక వసతి సముదాయం

## ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభం



తిరుమల **సెప్టెంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్)**తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం మరో అత్యాధునిక వసతి సముదాయం ప్రారంభమైంది. వేంకటాద్రి నిలయం యాత్రికుల వసతి సముదాయంను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఏపీ సీఎం చంద్రబాబు కలిసి ప్రారంభించారు.

మిగతా 2లో.

# దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం

## : ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్)** ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.



మిగతా 2లో.

## తెలంగాణ ప్రభుత్వం చేతికి

# హైదరాబాద్ మెట్రో

(మొదటి పేజీ తరువాయి)

దీని ప్రకారం మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఎల్ అండ్ టీకి ఉన్న రూ. 13 వేల కోట్ల రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేస్తుంది. అంతేకాకుండా, ఎల్ అండ్ టీకి రూ. 2,100 కోట్లు నగదు చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

దీని ద్వారా హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణ నుంచి ఎల్ అండ్ టీ వైదొలగనుంది. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ. 22 వేల కోట్లతో నిర్మించారు. 69 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లతో రూపొందించిన ఈ మొదటి దశ నిత్యం 4 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తోంది. అయితే ప్రయాణికుల సంఖ్య తగ్గడం, నిర్వహణ ఖర్చులు పెరగడం వంటి కారణాల వల్ల ఈ ప్రాజెక్టు భారంగా మారిందని ఎల్ అండ్ టీ ఇటీవల తెలిపింది. ఈ నేపథ్యంలో, మెట్రో మొదటి దశను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధమైంది.

# చిరంజీవి గట్టిగా అడిగితే జగన్ దిగొచ్చాడా?...

### అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేసిన బాలకృష్ణ

అమరావతి, **సెప్టెంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్)**

హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సినీ పరిశ్రమకు అవమానం జరిగిందని అన్నారు. అసెంబ్లీలో ప్రసంగిస్తూ, జగన్ ప్రభుత్వ హయాంలో సినీ పరిశ్రమ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి బాలకృష్ణ మాట్లాడారు. ఆనాడు సినీ ప్రముఖులకు తీవ్ర అవమానం జరిగిందని, కానీ ఎవరూ గట్టిగా నిలదీయలేకపోయారని అన్నారు. అప్పట్లో సినీ సమస్యలపై చర్చించేందుకు జగన్‌తో జరిగిన సమావేశానికి తనకు కూడా ఆహ్వానం అందిందని, అయితే తాను ఆ సమావేశానికి హాజరు కాలేదని బాలకృష్ణ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, బీజేపీ సభ్యుడు కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను బాలకృష్ణ తోసిపుచ్చారు. చిరంజీవి గట్టిగా అడిగితేనే జగన్ సమావేశానికి అంగీకరించారని కామినేని అనగా, అది సరికాదని బాలకృష్ణ అన్నారు. వాస్తవానికి ఎవరూ జగన్‌ను గట్టిగా అడగలేదని ఆయన కుండబద్దలు కొట్టారు. గట్టిగా అడిగితే జగన్ దిగొచ్చాడని అనడం అబద్ధం అని స్పష్టం చేశారు. ఆయనను (చిరంజీవిని) అవమానించారన్నది ఓకే... కానీ ఆయన చెబితే జగన్ దిగొచ్చాడంట అనేది నిజం కాదు అని వివరించారు.

ఇటీవల విడుదల చేసిన ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్డీసీ) జాబితాలో తన పేరు తొమ్మిదో స్థానంలో ఉండటంపై బాలకృష్ణ అసహనం వ్యక్తం చేశారు. “ఆ జాబితాను ఎవరు తయారు చేశారు?” అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ విషయంపై తాను సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్‌తో మాట్లాడినట్లు కూడా సభకు వెల్లడించారు.

## దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఇది ఆవిష్కరణ, సమైక్యత, అంతర్జాతీయాకరణపై దృష్టిపెడుతూ.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన, ఆధునిక పరిశ్రమలు, కొత్త ఆర్థికవ్యవస్థలను సృష్టించబోతున్నాయని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి భారత రక్షణ రంగంలో స్వదేశీ తత్వాన్ని బలపరుస్తూ, ఉత్తర్ ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మార్చనుందని ప్రధాని చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ లక్ష్యాలకు ఇది మరో మైలురాయిగా మోదీ అభివర్ణించారు.

..................................

## తిరుమలలో మరో ఆధునిక వసతి సముదాయం

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తు బుకింగ్ లేకున్నా భక్తులకు వసతి కల్పించేలా రూ.102 కోట్లతో నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. ఇందులో ఒకేసారి 4 వేల మందికి ఉచిత వసతి సౌకర్యం కల్పించనున్నారు. 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, 24 గంటలూ వేడి నీటి సదుపాయం ఇందులో ఉన్నాయి. పీఏసీ-5 ప్రాంగణంలో ఒకేసారి 80 మంది తలనీలాల సమర్పణకు వీలుగా కల్యాణకట్ట ఏర్పాటు-చేశారు. ఒకేసారి 1400 మంది భోజనానికి వీలుగా రెండు డైనింగ్ హాళ్లు ఉన్నాయి. వసతి గృహం బుకింగ్ కౌంటర్‌ను ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కలిసి సీఎం పరిశీలించారు. నూతన వసతిగృహంలో తొలి బుకింగ్ టోకెన్‌ను భక్తులకు అందించారు. కార్యక్రమంలో మంత్రులు లోకేశ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పాల్గొన్నారు. ఒకేసారి 1400 మంది భక్తులు భోజనం చేసేందుకు వీలుగా ఈ కాంప్లెక్సులో రెండు భారీ డైనింగ్ హాళ్లను కూడా అందుబాటు-లో ఉంచారు. ఈ సందర్భంగా వసతి గృహం బుకింగ్ కౌంటర్ లో బుకింగ్ జరుగుతున్న విధానాన్ని అధికారులు వివరించారు. తొలి వసతి బుకింగ్ టోకెన్ ఓ భక్తురాలికి సీఎం చంద్రబాబు అందించారు. తిరుమల పోటులో కొత్తగా తీసుకువచ్చిన ప్రసాదం తయారీ కోసం వినియోగించే సార్టింగ్ యంత్రాలను ప్రారంభించారు. అనంతరం ఈ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసిన వ్యర్థాల సేకరణ యంత్రాన్ని ఇరువురు నేతలు ఆసక్తిగా పరిశీలించారు.

# ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



ఈ రాష్ట్రంలో పేదరికంలేని సమాజం రావాలి.. అది విద్య ద్వారానే సాధ్యమవుతుంది. అందులో టీచర్లదే కీలక పాత్ర. పిల్లల భవిష్యత్తు మారుస్తారనే టీచర్లను ఎక్కువగా గౌరవిస్తాను. నేను రాజకీయాల్లోకి రావడానికి ఎకనమిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణ ప్రోత్సహించారు. యూనివర్సిటీ క్యాంపస్ నుంచే ఎమ్మెల్యేగా పోటీ- చేశా. ఎమ్మెల్యేగా ఎన్నికైనరెండేళ్లకే మంత్రి అయ్యాను. మనల్ని ప్రోత్సహించే వారుంటే ఆకాశమే హద్దుగా ఉంటుంది. పిల్లల్లో నైపుణ్యాలను ఉపాధ్యాయులే గుర్తించాలి. ప్రపంచ మార్పుల మేరకు ఏపీ యువత విద్య అభ్యసించాలి. పిల్లల మనోభావాల మేరకు చెబితే మంచి ఫలితాలు వస్తాయని చంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు డీఎస్సీలో టీ-చర్లుగా ఎంపి-కై-న 15,941 అభ్యర్థులకు నియమాక పత్రాలను అందజేశారు. కొద్దిసేపు టిచర్లతో ముచ్చటించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అనంతరం సభను ఉద్దేశించి చంద్రబాబు ప్రసగించారు. ఇకపై ప్రతిఏటా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని నిరుద్యోగులకు శభవార్త చెప్పారు. ఏపీలో చేతకాని పక్షం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. మంచి చేయదు.. మంచి జరుగుతుంటే ఓర్వలేదని ఆరోపించారు. గతంలో పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితిని గుర్తు చేశారు. కానీ టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు వచ్చాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యావ్యవస్థ నాశనం అయ్యిందని చంద్రబాబు మండిపడ్డారు. తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టానని చంద్రబాబు తెలిపారు. టీ-చర్లుగా నియామక పత్రాలు తీసుకున్న వారిని అభినందించారు. అవినీతి లేకుండా.. పారదర్శకంగా డీఎస్సీ పక్రియ చేపట్టి.. టీ-చర్ల పోస్టింగ్ ఇచ్చామన్నారు. బాబు షూరిటీ-.. జాబ్ గ్యారెంటీ- అని చెప్పాను.. దాన్ని నిజం చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. రూ. 10 లక్షల కోట్లు- పెట్టు-బడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. వాటి ద్వారా నిరుద్యోగులకు 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీని పెట్టి, 1,96,619 ఉద్యోగాలిచ్చామన్నారు. ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుంది.. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలని ఆయన సూచించారు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారని మండిపడ్డారు. అన్ని ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించిన లోకేష్ టీ-ంను చంద్రబాబు అభినందించారు. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం.. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు.. ధరలు తగ్గించారని పేర్కొన్నారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం.. సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని వివరించారు. పేరెంట్ టీ-చర్ల మీటింగులు నిర్వహిస్తున్నామని చెప్పారు. మన బడి-మన భవిష్యత్ పేరుతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నట్లు- చెప్పుకొచ్చారు. టీ-చర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా బదిలీలు పూర్తి చేశామని ధీమా వ్యక్తం చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామన్నారు.నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు.. ఇది వినూత్నంగా ఉందని చంద్రబాబు తెలిపారు. ఈసారి స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు-, పుస్తకాలు ఇచ్చామని పేర్కొన్నారు. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి.. ఆదాయం పెరుగుతుందన్నారు. తద్వారా సంక్షేమం సజావుగా సాగించవచ్చని వివరించారు. విలువలతో కూడిన విద్యను అందించేలా టీ-చర్లంతా పని చేయాలని ఆయన సూచించారు. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీ-చర్లు పాఠాలు చెప్పాలని తెలిపారు. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీ-చర్లు తీసుకోవాలని ఆదేశించారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీ-చర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. తాను నిత్య విద్యార్థినని.. కొత్త విషయాలు నేర్చుకుంటానని సీఎం చంద్రబాబు తెలిపారు. అవి ప్రజలకు ఉపయోగపడతాయనుకుంటే వాటిని అమలు చేస్తానని స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపమని ఆరోపించారు. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని మండిపడ్డారు. ఇంగ్లిష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయని అన్నారు. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చామని ధీమా వ్యక్తం చేశారు. ఇది మరింతగా పెరగాలని కోరుకుంటున్నట్లు- చెప్పారు. విద్యాశాఖ కఠినంగా ఉంటు-ందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజిగ్గా తీసుకున్నారని గుర్తు చేశారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయని, దీంతో అభివృద్ధిలో రాష్ట్రం దూసుకెళ్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మెగా డీఎస్సీ విజేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నా చొరవతోనే సమస్యలు పరిష్కారం

### అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై చిరంజీవి క్లారిటీ

అమరావతి, **సెప్టెంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్)**

ఏపీ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. నాడు టాలీవుడ్ ప్రముఖులను కలిసేందుకు జగన్ ఆసక్తి చూపలేదని, చిరంజీవి గట్టిగా అడగడంతోనే జగన్ దిగొచ్చాడని, టాలీవుడ్ పెద్దలను కలిశాడని ఇవాళ్టి సభా సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. అయితే, కామినేని వ్యాఖ్యలను బాలయ్య తప్పుబట్టారు. చిరంజీవి గట్టిగా అడిగితే జగన్ సమావేశానికి ఒప్పుకున్నాడన్నది అబద్ధం అని ఖండించారు. ఆ సైకో గాడ్ని కలిసేందుకు ఇండస్ట్రీ వాళ్లు వెళ్లిన సమయంలో చిరంజీవికి అవమానం జరిగిందన్నది నిజమేనని అన్నారు.

ఈ వ్యాఖ్యలపైనే తాజాగా చిరంజీవి స్పందించారు. నాడు తనను జగన్ సాదరంగా ఆహ్వానించారని చిరంజీవి వెల్లడించారు. అపాయింట్ మెంట్ ఇస్తే సినీ పరిశ్రమ ముఖ్యులందరం కలిసి వస్తామని జగన్ కు చెప్పానని వివరించారు. నాటి సీఎం జగన్ ఆహ్వానం మేరకే తాను ఆయన నివాసానికి వెళ్లానని స్పష్టం చేశారు. ఆ భేటీలో... సినీ రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను జగన్ కు వివరించానని తెలిపారు. కాగా, అప్పుడు కొవిడ్ పరిస్థితుల నేపథ్యంలో, ఐదుగురే రావాలని జగన్ చెప్పారని చిరంజీవి గుర్తుచేసుకున్నారు. అయితే, తాము 10 మందిమి వస్తామని చెప్పామని, అందుకు ఆయన అంగీకరించారని వెల్లడించారు. అప్పుడు, బాలకృష్ణ ఫోన్ చేస్తే అందుబాటులోకి రాలేదని అన్నారు. తన పేరు ప్రస్తావనకు వచ్చింది కాబట్టే తాను వివరణ ఇస్తున్నానని చిరంజీవి స్పష్టం చేశారు. “ఏపీ అసెంబ్లీ సమావేశంలో కామినేని శ్రీనివాస్ వ్యాఖ్యలకు నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ మాట్లాడిన మాటల్లో నా పేరు ప్రస్తావ-నకు రావడం జరిగింది. అసెంబ్లీ వేదికగా బాలకృష్ణ మాట్లాడుతూ “చిరంజీవి గారు గట్టిగా అడిగితే అప్పుడు జగన్ దిగొచ్చాడు అన్నది అబద్ధం. గట్టిగా ఎవడూ అడగలేదు అక్కడ” అంటూ ” ఆయనంత పెద్ద గట్టిగా చెబితే ఈయన దిగొచ్చాడంట. లేకపోతే సినిమాటోగ్రఫీ మినిస్టరును కలవడన్నాడట” అంటూ ఒకింత వ్యంగ్యంగా చెప్పడాన్ని నేను టీవీ ఛానల్ లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూశాను. ఈ అంశంలో నా పేరు ప్రస్తావనకు వచ్చింది కనుక నేను ప్రజలకు వివరణ ఇవ్వదలిచాను. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు... తెలుగు సినీ పరిశ్రమకు చెందిన కొందరు నిర్మాతలు, దర్శకులు, ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు నా వద్దకు వచ్చి సినీ నిర్మాణ వ్యయం పెరుగుతున్న దృష్ట్యా సినిమా టికెట్ల ధరల పెంపుదల గురించి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడితే బాగుంటుందని, అందుకు నన్ను చొరవ తీసుకోవాలని కోరారు. అప్పుడు నన్ను కలిసిన వారిలో రాజమౌళి, కొరటాల శివ, త్రివిక్రమ్ శ్రీనివాస్, మహేశ్, ఎన్టీ రామారావు, డీవీవీ దానయ్య, మైత్రి మూవీస్ వారు, ఇంకా ఇద్దరు, ముగ్గురు ప్రముఖులు ఉన్నారు. వారి సూచనల మేరకు నేను అప్పటి రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి పేర్ని నానితో ఫోన్ లో మాట్లాడాను. టికెట్ల ధరల విషయం మంత్రి గారితో మాట్లాడి చెబుతానని ఆయన నాతో చెప్పారు. ఆ తర్వాత ఓ రోజు ఆయన నాకు ఫోన్ చేసి... ముఖ్యమంత్రి గారు ముందు మీతో ఒన్ టు ఒన్ కలుస్తానని చెప్పారు. లంచ్ కి రావాలని చెప్పారంటూ డేట్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారి ఆహ్వానం మేరకు నేను ఆయన నివాసానికి వెళ్లాను. నన్ను వారు సాదరంగా ఆహ్వానించారు. లంచ్ చేస్తున్న సమయంలోనే నేను సినీ పరిశ్రమ ఇబ్బందుల్ని వారికి వివరించాను. ఇండస్ట్రీకి మీకు మధ్య గ్యాప్ ఉందని అందరూ అనుకుంటున్నారని, సమయం ఇస్తే అందరం కలిసి వస్తామని ఆయనకు తెలిపాను. కొన్ని రోజుల తర్వాత మంత్రి పేర్నినాని నాకు ఫోన్ చేసి కొవిడ్ రెండో దశ కొనసాగుతున్నందున, ఐదుగురు మాత్రమే వస్తే బాగుంటుంది అని చెప్పారు. నేనప్పుడు ఓ పదిమందిమి వస్తామని చెబితే సరేనని అన్నారు. డేట్ ఫిక్స్ చేశారు. అప్పుడు నేను బాలకృష్ణ గారిని ఫోన్ ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించాను. ఆయన అందుబాటులోకి రాలేదు. జెమిని కిరణ్ ను వెళ్లి బాలకృష్ణను కలవమని చెప్పాను. ఆయన మూడుసార్లు ప్రయత్నించినా బాలకృష్ణను కలవలేకపోయారు. దాంతో నేను ఒక ఫ్లైట్ ఏర్పాటు చేసి ఆర్.నారాయణ మూర్తితో సహా మరి కొంతమందిని తీసుకువెళ్లి ముఖ్యమంత్రి గారిని కలిశాను. ఆ సమయంలో నేను ముఖ్యమంత్రి గారితో సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని వివరించాను. సినీ పరిశ్రమకు ప్రభుత్వ సహకారం అందించాలని కోరాను. అందుకు అక్కడున్న వారందరూ సాక్ష్యమే. నేను ఆ రకమైన చొరవ తీసుకోవడం వల్లనే అప్పుడు ప్రభుత్వం సినిమా టికెట్ల ధరల పెంపుదలకు అంగీకరించింది. ఆ నిర్ణయం సినీ పరిశ్రమకు ఎంతో కొంత మేలు చేసింది. ఆ నిర్ణయం వల్ల మీ వీరసింహా రెడ్డి సినిమాకైనా, నా వాల్తేరు వీరయ్య సినిమాకైనా టికెట్ రేట్స్ పెంచడానికి కారణమైంది. తద్వారా ఇటు నిర్మాతలకు, అటు డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు లాభం చేకూరింది. నేను రాష్ట్ర ముఖ్యమంత్రితోనైనా, సామాన్యుడితోనైనా నా సహజ సిద్ధమైన ధోరణిలోనే గౌరవం ఇచ్చిపుచ్చుకునే విధానంలోనే మాట్లాడుతాను. నేను ప్రస్తుతం ఇండియాలో లేను కనుక పత్రికా ప్రకటన ద్వారా జరిగిన వాస్తవాన్ని అందరికీ తెలియచేస్తున్నాను” అని చిరంజీవి ఓ పత్రికా ప్రకటనలో వివరించారు.

# తప్పు చేయను.. చేసేవారిని వదలను

అమరావతి, **సెప్టెంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్):** తను ఎలాంటి తప్పు చేయనని, తప్పు చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. రాజకీయ ముసుగులో తప్పులు చేస్తూ నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. డ్రోన్లు, సిసి కెమెరాలతో రాష్ట్రం మొత్తం డేగకన్నుతో పరిశీలిస్తున్నామని, ఎవరు కూడా తప్పులు చేసి ఇక తప్పించుకోలేరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్ప కాలిక చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. శాంతిభద్రతలు- సామాజిక మాధ్యమాల అంశంపై సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపైనా అత్యాచారయత్నం కేసులు పెట్టారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ- స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన అక్రమకేసుల బాధితులే అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. తనపై 17 కేసులు పెట్టి వేధించారని.. ఇది అరాచకానికి పరాకాష్ఠ అంటూ మండపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారని.. 'అంగళ్లులో గత పాలకులు నాపై దాడి చేసి తిరిగి నాపైనే కేసులు పెట్టారని గుర్తుచేశారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు- తొలగించి వేధించారని మండిపడ్డారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలందరిపై కేసులు పెట్టారని తెలిపారు . గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే అని అన్నారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు తమకు నిద్ర లేకుండా పోయిందని అప్పటి దారుణాలను సీఎం వివరించారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడుతుంటే.. స్నానాలు చేసే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాదయాత్రలోనూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. వీళ్ల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారని.. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగపూర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అంత్యంత గౌరవప్రదమైనదన్నారు. చివరకు ట్రంప్, కిమ్‌కు చర్చలు సింగపూర్‌లో పెట్టారని తెలిపారు. సింగపూర్‌లో నైట్ క్లీనింగ్ చూసి హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లు- గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో రాజధానిని కడతామని చెప్పామని.. సింగపూర్‌కు సమానంగా కడతామని తెలిపారు. అక్కడి ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను ఫ్రీగా చేసి ఇచ్చిందని.. అలాంటి వాళ్లను వీళ్లు భయపెట్టా రంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు విరుచుకుపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పాలకుల హయాంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని..కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నామన్నారు. నేరస్థులకు అండగా ఉండే రాజకీయ నేతలను తాను ఇంతవరకూ చూడలేదని.. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయటపెట్టాలని... వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారని తెలిపారు.

వాహనాలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగానే ఉంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం టెక్నాలజీ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని.. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



## హ్యాపీ మొబైల్ షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన వెండితెర హీరోయిన్ రితిక నాయక్





**ఆత్మకూరు సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** ఆత్మకూరు పట్టణంలో నూతనంగా ప్రారంభించిన హ్యాపీ మొబైల్ షోరూం-ప్రారంభోత్సవానికి గురువారం విచ్చేసిన వెండితెర హీరోయిన్ రితిక నాయక్, ప్రముఖులు ఆత్మకూరు పట్టణంలో హ్యాపీ మొబైల్ షోరూం "హ్యాపీ ఫెస్టివ్ ధమాకా సెవెన్ క్రోర్స్ వర్త్ ఆఫర్స్" పేరుతో మెగా డిస్కౌంట్ ప్రారంభోత్సవం జరిగినది. ఈ ప్రారంభోత్సవానికి ఈ మధ్య విడుదలైన మిరాయి చిత్ర కథానాయకి అయినటువంటి రితిక నాయక్, ప్రముఖులు ఈ ప్రారంభోత్సవానికి హాజరై "బై వన్ గెట్ సెవెన్ ఫ్రీ మెగా ఆఫర్ "తో ఈ మొబైల్ షోరూమ్ ను ప్రారంభించడం జరిగింది. దీనితో పాటుగా రితిక నాయక్ తన ఆటపాటలతో అక్కడ చేర వచ్చినటువంటి కుర్ర కారును, జనాలను కుర్రూతలూగించారు. దీనికి ఆత్మకూరు తదితర ప్రాంత ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. గౌడ్ సెంటర్ నుండి స్టేట్ బ్యాంక్ వరకు ఉన్నటువంటి మెయిన్ రోడ్డు మొత్తము జనసంద్రమైంది.

## అంతర్జాతీయ యోగ ఫెడరేషన్ డైరెక్టర్ గా అవినాష్ శెట్టి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)**
కర్నూలు జిల్లా యోగా సంఘం అధ్యక్షులుగా ఉన్న అవినాష్ శెట్టిని భారతదేశ నుంచి అంతర్జాతీయ డైరెక్టర్ గా నియమిస్తూ యోగా ఫెడరేషన్ ఆఫ్ ఏషియా అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణ,అంతర్జాతీయ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ధర్మాచారి మైత్రానంద గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2025 నుంచి 2028 అవినాష్ శెట్టి ఈ పదవీలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అవినాష్ శెట్టి నియామకం పట్ల రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి,కర్నూలు జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి రుద్ర రెడ్డి, కర్నూలు జిల్లా యోగ సంఘం కార్యదర్శి మునిస్వామి, సభ్యులు సాయి కృష్ణ,శశిధర్,డాక్టర్ ముంతాజ్ బేగం, శ్రీనివాసులు,జిల్లా ఒలంపిక్ సంఘం నాయకులు,రాష్ట్ర యోగ సంఘం సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## ఎస్సీ,ఎస్టీ కేసులో స్టేషన్ బెయిల్ ఇవ్వరాదు

### - కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 25,,(రిపబ్లిక్ న్యూస్ ):** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులో ముద్దాయిలకు స్టేషన్ బెయిల్ ఇవ్వరాదని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్ ) కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం విజయవాడ నందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ బాధితులతో జరిగిన ధర్నా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని నీరు గార్చకుండా పటిష్టంగా అమలు చేయాలని విన్నవించారు. రాజకీయ నాయకుల జోక్యంతో కేసులు కట్టడం, ఫాల్స్ చేయడం, రాజీ వంటి చర్యల వల్ల నీరుగారి నిజమైన బాధితులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. ఈ డిమాండ్లతో ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ బాధితులతో కలిసి జిల్లా కేంద్రాలలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ ఉద్యమానికి అట్రాసిటి చట్టం పరిరక్షణ దిశగా కలిసొచ్చే వ్యక్తులతోనూ, శక్తులతోనూ ముందుకెళు తున్నట్లు పేర్కొన్నారు.

## బీజేపీ,నేత వైసిపీలో చేరిక



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 25, (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన బీజేపీ, టీడీపీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో గురువారం చేరారు. వీరిలో కె.ఆర్.మురహరి రెడ్డి (ఎమ్మిగనూరు బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జ్), కిరణ్ కుమార్ (బీజేపీ ఎమ్మిగనూరు టౌన్ ప్రెసిడెంట్), మాల మధుబాబు (టీడీపీ మాజీ కౌన్సిలర్ ఎమ్మిగనూరు), చేనేత మల్లికార్జున (టీడీపీ ఎమ్మిగనూరు సిటీ జనరల్ సెక్రటరీ) ఉన్నారు. వారి వెంట ఎమ్మిగనూరు వైసిపి ఇన్చార్జి బుట్ట రేణుక, వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, కర్నూలు జిల్లా ఎస్ఐ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధితున్ని పరామర్శించిన యూనిట్ ఇంచార్జి



**మహానంది, సెప్టెంబర్25,(రిపబ్లిక్ న్యూస్).** పురుగుల మందు తాగి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు మద్దిలేటిని మసీదుపురం గ్రామం తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జి చంద్ర మౌళీశ్వర రెడ్డి పరామర్శించారు.గురువారం ఆసుపత్రి వద్దకు వెళ్లి బాధితుడి ఆరోగ్యం గురించి వివరాలు తెలుసుకున్నారు. అవసరమైతే మెరుగైన చికిత్సకోసం కర్నూలుకు తీసుకెళ్తానని తెలిపారు. ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు. ఖర్చుల నిమిత్తం కొంత నగదును అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత



### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి విశేష స్పందన

### వంద శాతం వీధి దీపాలు మరమ్మత్తులు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)**
నగర ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో 'డయల్ యువర్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రజల నుండి విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుండి 41 ఫిర్యాదులు అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, రహదారుల, డ్రైనేజీ కాలువల వంటి మౌలిక వసతుల కల్పన పనులు నిధుల లభ్యత బట్టి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ప్రత్యామ్నాయంగా డబ్ల్యూబియం రహదారుల నిర్మాణానికి కృషి చేస్తామని, అసంపూర్తిగా ఉన్న పనులను సైతం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. వీధి దీపాలు వంద శాతం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుధ్య పనులను ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా మెరుగుపరుస్తామని, వీలైనంత వరకు పగటిపూట సరఫరా చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, ఉన్నత న్యాయస్థానం నుండి త్వరలో శాశ్వత పరిష్కారానికి ఆదేశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపై ఈ కార్యక్రమం ప్రతి వారం నిర్వహిస్తామని తెలిపారు.
కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, డిసిసి వెంకటరమణ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాష, మధు, తదితరులు పాల్గొన్నారు.

### ఫిర్యాదుల వివరాలు:

పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ సమీపంలో శ్రీరామ రెసిడెన్సీ వీధి నందు దీపాలను మున్సిపల్ నిర్వహణలోకి తీసుకోవాలని సిద్దప్ప విన్నవించారు.
ఇందిరాగాంధీ నగర్‌లో వీధి దీపాలు ఏర్పాటు చేసి, ప్యాచ్ వర్కులు చేయాలని ఈశ్వరయ్య కోరారు.
గణేష్ నగర్‌లో తాగునీటి సరఫరా పగటి పూట అందించాలని నిర్మల తెలిపారు.
ప్రకాష్ నగర్‌లో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి, రహదారి మరమ్మత్తు చేయాలని అర్షియా విన్నవించారు.
సమత నగర్‌లో సిసి రహదారి నిర్మించాలని యశ్వశీ కోరారు.
శ్రీనివాస నగర్‌లో సీసీ రహదారి నిర్మించాలని సతీష్ శర్మ విన్నవించారు.
గణేష్ నగర్‌లో తాగునీటి సరఫరా సమయం పెంచాలని సావిత్రి తెలిపారు.
జొహరపురం రోడ్డు చంద్రశేఖర్ నగర్ పార్కును అన్యాక్రాంతం చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని రాంమోహన్ రెడ్డి విన్నవించారు.
వెంకటాద్రి నగర్, మణికంఠ హోమ్స్ నందు రహదారులు నిర్మించాలని వెంకటరమణ కోరారు.
సంపత్ నగర్‌లో రహదారిపై వాహనాలు, టైర్లు అడ్డంగా ఉన్నాయని కిరణ్ రాజ్ ఫిర్యాదు చేశారు.
షరీన్ నగర్‌లో రహదారి నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని నాగమద్దలేటి విన్నవించారు.
షరీన్ నగర్‌లో స్థంభం మార్చాలని రామకృష్ణ కోరారు.
బాలాజీ నగర్‌లో సచివాలయ సిబ్బంది అందుబాటులో లేరని, సిబ్బంది వివరాల డిస్ప్లే ఏర్పాటు చేయాలని అహ్మద్ విన్నవించారు.
న్యూ ఎన్జీవో కాలనీలో 20 రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని సత్యప్రకాష్ తెలిపారు.
ఎఫ్‌సిఐ కాలనీలో రహదారి నిర్మాణం చేపట్టి, తాగునీటి ట్యాంకర్లను పంపించాలని శ్రీధర్ కోరారు. రాంనగర్‌లో మంజూరైన రహదారి నిర్మించాలని జబ్బార్ విన్నవించారు. సంతోష్ నగర్, పంచముఖి నగర్‌లో రహదారి నిర్మించాలని అయ్యన్న కోరారు.గీత నగర్‌లో రహదారి పక్కన పిచ్చి మొక్కలు తొలగించాలని సుధాకర్ రెడ్డి తెలిపారు. సంపత్ నగర్‌లో తాగునీటి సమస్యతో పాటు వాహనాలు అడ్డంగా ఉన్నాయని గంగాధర్ రెడ్డి విన్నవించారు.
జొహరపురం రోడ్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని నరేందనాథ్ రెడ్డి కోరారు. పాత బస్టాండ్ సాయిబాబా ఆలయం వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సత్యనారాయణ విన్నవించారు. ముజఫర్ నగర్‌లో పూడికతీత పనులు చేపట్టాలని చిన్న వెంకటేశ్వర్లు కోరారు.

# బేడ, బుడగజంగాలను ఎస్సీలుగా గుర్తించాలి

### ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కృతజ్ఞతలు



**ఎమ్మిగనూరు.సెప్టెంబర్, 25, (రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమలోని బేడ, బుడగ జంగాలకు అడ్డుగా ఉన్న జీవో ఎం.ఎస్. నెంబర్ 144 ను రద్దు పరచి ఎస్సీలుగా గుర్తించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేయడం జరిగిందని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న తెలిపారు. ఆయన గురువారం తన స్వగృహం నందు బేడ,బుడగ జంగాల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, బేడ,బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రకోట సంకుల మహాలింగప్పలతో కలిసి పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డోన్ శాసనసభ్యులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు గౌ శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు అసెంబ్లీలో బేడ,బుడగ జంగాలను ఏకసభ్య కమిషన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జేసి శర్మ నివేదిక ఆధారంగా ఎస్సీలుగా గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ 59 ఉప కులాలలో వరుస సంఖ్య 9 లో ఉన్న బేడ, బుడగ జంగాలు వీరిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎస్సీలుగా గుర్తించడం జరిగిందని, అయితే కొందరి స్వార్థపరుల పిటిషన్ మేరకు బేడ, బుడగజంగాలు రాయలసీమలో లేరని 2008 లో జీవో ఎం.ఎస్. నెంబర్ 144 జారీ చేయడం శోచనీయమన్నారు.1961 నుండి ఇప్పటివరకు నిర్వహిస్తున్న జనాభా లెక్కల ప్రకారం , ఎస్సీలు అభివృద్ధి లక్ష్యంగా 1964లో కేంద్ర ప్రభుత్వం నియమించిన లోకూర్ జాతీయ కమిషన్ నివేదిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్డ్ కులాల ఏబిసిడి వర్గీకరణ మీద 1996 లో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ రామచంద్రరాజు కమిషన్,2007 లో కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ లతో పాటు రాయలసీమ కోస్తాంధ్ర జిల్లాలలో బేడ,బుడగ జంగాల స్థితిగతులను అధ్యయనం చేయుట కొరకు ప్రభుత్వం నియమించిన జస్టిస్ మోతిలాల్ బి నాయక్ కమిటీలు రాయలసీమలో బేడ, బుడగ జంగాలు ఉన్నారని వారిని ఎస్సీలుగా గుర్తించి విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో రిజర్వేషన్లు అవకాశాలు కల్పించాలని నివేదికను సమర్పించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారిని కలిసి బేడ,బుడగ జంగాల సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా విన్నవిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో... బేడ,బుడగ జంగం నాయకులు ధూపం ఆంజనయ్య, గానిగ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాసం ఫ్యాషన్స్ ప్రారంభం

### ప్రారంభించిన సినీ నటి నిది అగర్వాల్ -భారీగా తరలివచ్చిన అభిమానులు





**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్):** శివ సర్కిల్లో కాసంఫ్యాషన్స్ 21వ స్టోర్ సినీనటి నిధి అగర్వాల్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభం జరిగింది. ముందుగా రిబ్బన్ కట్ చేసే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం ఆట పాటలతో సందడి చేసి అభిమానులను అలరించిన అందాల సినీ తార నిధి అగర్వాల్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో కాసంఫ్యాషన్స్ పేరు గాంచిందని అన్నారు.ఈ స్టోర్ ను ఎమ్మిగనూరు లో ప్రారంభించడం ఆనందంగా ఉందని,నిధి అగర్వాల్ కాసం ఫ్యాషన్స్ లోని లేడీస్,జెంట్స్, కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు.అలాగే షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్,కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ లు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 5 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్లలో21వ స్టోర్స్ ప్రారంభం చేశామని,మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. షాపింగ్ మాల్ దగ్గర పండుగ వాతావరణంలో నెలకొంది.



# పట్టణ ప్రణాళిక సమస్యలపై ఓపెన్ ఫోరం

### కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ - పౌరుల సమస్యలకు సత్వరమే పరిష్కారం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)**
కర్నూలు నగరంలో పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎస్బిఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్, నిర్మాణ అనుమతులు వంటి సేవలలో తలెత్తుతున్న ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా చెప్పవచ్చన్నారు. పౌరుల ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకత పెంచడమే కాకుండా వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతాయని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్



**గుత్తి సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని సిపిఐ కాలనీలో సుంకులమ్మ ఆలయం వద్ద స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించారు డాక్టర్ ఆయేషా అంజుమ్ మాట్లాడుతూ మహిళలకు క్యాన్సర్ పై రక్త పరీక్షలు అవగాహన గర్భిణీలకు బాలింతలకు వైద్య సేవలు తోపాటు షుగరు బిపి అసంక్రమిత వ్యాధులపై అవగాహన నిర్వహించారు ప్రతి ఒక్కరు ఇంటి ముందర పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యాలు పాలు కాకుండా ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుంకన్న యాదవ్ డాక్టర్ ఆ యేషా అంజమ్ అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి ఏఎన్ఎం సుగుణమ్మ అంగన్వాడి టీచర్ కృష్ణకుమారి బాబమ్మ నసీమా ఆశ వర్కర్ లక్ష్మి భాగ్యమ్మ వెంకటేష్ యాదవ్ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని హాస్పటల్ సీజ్

### రక్ష హాస్పిటల్ ,భాష హాస్పిటల్ సీజింగ్ -జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి ఆదేశాలు



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఛాంబరులో జరిగిన జిల్లా స్థాయి మల్టిమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ (పి సి అండ్ పి ఎన్ డి టి చట్టం) సమావేశంలో రెండు ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారుఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పి సి అండ్ పి ఎన్ డి టి చట్టం అమలు తీరుపై సమీక్ష నిర్వహించరు కమిటీ చర్చ అనంతరం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కోడుమూరు భాష ఆసుపత్రిపై ప్రైవేట్ కేసు నమోదు చేయాలని అలాగే కర్నూలులో రక్ష ఆసుపత్రి నిర్లక్ష్యంతో ఒక గర్భిణీ మరణానికి కారణమైనందున ఆ ఆసుపత్రిపై కేసు నమోదు చేసి సీజ్ చేయాలని తీర్మానించారుకమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇకపై ఇటువంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడే ఆసుపత్రులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 7 వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి లక్ష్మీరాజ్యం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. శాంతికళ, సి.ఐ. తబ్రేజ్, ఎన్జీవో ప్రతినిధి డా. బాలమద్దయ్య, నోడల్ ఆఫీసర్ డా. నాగప్రసాద్ బాబు, ప్రోగ్రాం కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదంలో గాయపడిన వేంపెంట గ్రామ టిడిపి కార్యకర్త రవీంద్ర నాయక్ కు 5వేలు ఆర్థిక సహాయం అందించిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు



**పాములపాడు సెప్టెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త రవీంద్ర నాయక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, కుటుంబానికి ధైర్యంగా ఉండాలని తెలుపడం జరిగింది.అనంతరం గాయపడిన రవీంద్ర నాయక్ కు అంతర్జాతీయ సమాజ సేవకుడు %డ% సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.
ఏమి కాదు త్వరగా నయం అవుతుంది, ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలని అంతర్జాతీయ సమాజం సేవకుడు %డ% సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె.సత్యరాజ్, మాజీ ఎంపీటీసీ- శివకుమార్, జీ.సుబ్బరావు, బొమ్మ.రాజేష్, బోనపల్లె.వినయ్, డీలర్-మధు గౌడ్, దారా.జీవన్న, దారా.ప్రసన్న, వేమారెడ్డి, బోనపల్లె.సురేష్, చిన్నస్వామి ఆచారి, ముద్దపాటి.ప్రసాద్, బోనాల.భాస్కర్, మొగిలి శ్రీను, దారా.కిరణ్, చంద్ర, రామచంద్రుడు, పెద్ద రాజయ్య, స్వాములు, నెత్తికొప్పుల.జయన్న, జంబి.శ్రీను, సుంకేసుల.వెంకటరమణ, ఏడిండ్ల.ప్రవీణ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆత్మకూరు సొసైటీ చైర్మన్ షహాబుద్దీన్ కు ఘనంగా సన్మానం చేసిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు.



**పాములపాడు సెప్టెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్:-** ఆత్మకూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ చైర్మన్ షహబుద్దీన్ ని పాములపాడు మండలంలోని, వేంపేట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు మర్యాదపూర్వకంగ కలిసి, శాలువా కప్పి, పూల బొకే చేతికి అందించి శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు యువ సైన్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు







**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 25,( రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల్ల అటవీ ప్రాంతంలోని ఓంకార క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. క్షేత్రంలోని శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో వెలసిన శ్రీ గాయత్రీ మాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారు ప్రతిరోజు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. అమ్మవారికి ఒక్క అవతారం ఒక ప్రత్యేకతగా నిలుస్తుంది. అత్యంత విశిష్టమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు. ఇక్కడ అనునిత్యం భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం విశేషం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడికి చేరుకొని స్వామి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది.

# స్వేచ్ఛత హై సేవ కార్యక్రమం



**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం పాలకొలను గ్రామంలో గురువారం నాడు,ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ నాథ్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓర్వకల్ మండలం పాలకొలను గ్రామపంచాయతీలో సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శి మరియు సుధాకర్ రెడ్డి NREGS సిబ్బంది , గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# ఆత్మకూరులో స్వచ్ఛత హై సేవ కార్యక్రమం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన సూచనల మేరకు స్వచ్ఛత హై సేవా అను కార్యక్రమములో భాగంగా గురువారం ఏక్ దిన్ ఏ గంట ఏక్ సాత్ శ్రమదాన్ అను కార్యక్రమము ఆత్మకూరు పురపాలక సంఘం వారిచే గౌడ్ సెంటర్ నందు నిర్వహించబడినది.ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది, ఆత్మకూరు పురపాలక సంఘం ఆఫీస్ సిబ్బంది హాజరైయ్యారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం





**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండల కేంద్రంలో గురువారంస్వచ్ఛత హి స్వేవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏక్ దిన్, ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది,ఉపాధి హామీ పథక సిబ్బందిఅందరూ మండల పరిషత్ కార్యలయ ఆవరణలో శ్రమాధానం చేయడం జరిగినది

# తల్లి తండ్రి కలను నెరవేర్చిన కొడుకు



**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలం, మధుపాం గ్రామానికి చెందిన మామిడి లక్ష్మణరావుని ఉన్నత చదువులు చదివించాలని కలలు కన్న తండ్రి ఆదినారాయణ కన్నుమూశారు. తల్లి సత్యవతి వ్యవసాయ కూలీగా, తమ్ముడు బొంతలు కుడుతూ వచ్చిన డబ్బులతో లక్ష్మణరావు చదువుకు అండగా నిలిచారు. గత నాలుగు %DSC%లలో విజయం సాధించలేకపోయినా, ఆయన ఆశ వదులుకోలేదు. మెగా డీఎస్సీ కొట్టి తన తండ్రి కలను సాకారం చేశాడు.

# లంచం అడిగిన కార్యదర్శిపై విచారణ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26రిపబ్లిక్ న్యూస్** నారాయణఖే నియోజకవర్గం నిజాంపేట్ మండల కేంద్రంలో ఈదుల్ తండా పంచాయతీఇందిరమ్మ ఇంటి నిర్మాణ ఫోటో తీసేందుకు రూ. 5000 లంచం అడిగిన నిజాంపేట్ మండలం ఈదుల్ తండా పంచాయతీ కార్యదర్శిపై బుధవారం గృహ నిర్మాణ పీడీ చలపతిరావు విచారణ జరిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు తులసిబాయి టోల్ ఫ్రీ నంబర్కి ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో పీడీ విచారణ చేపట్టారు. విచారణ నివేదికను

# గుత్తి ఆర్ఎస్ లో అట్టహాసంగా అంతర్రాష్ట్ర ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం.

### - స్నేహితునికి జ్ఞాపకార్థముగా ఫుట్బాల్ టోర్నమెంట్






**గుత్తి సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి అర్ఎస్ లోని రైల్వే ఇన్స్టిట్యూట్ క్రీడా మైదానంలో అంతర్రాష్ట్ర ఫుట్ బాల్ టోర్నమెంట్ గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది.గౌతమీపురి ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్డీటీ, రైల్వే ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రేమ్, సూరి మెమోరియల్ టోర్నమెంట్ ను గుత్తి డీజల్, ఎలక్ట్రికల్ లోకో షెడ్ సీనియర్ డీఎంఈ రమేష్, కమీషనర్ జబ్బర్ మియా,ఎస్ఐ సురేష్, టీడీపీ సీనియర్ నాయకుడు దిల్ కా శీన, టీడీపీ యువ నాయకులు ఆర్ యస్ రాజా,ఆసుపత్రి కమిటీ సభ్యులు బోయ రమేష్,లు గురువారం టాస్ వేసి ప్రారంభించారు.మొదటి మ్యాచ్ గుత్తి ఆర్ఎస్,గుత్తి టౌన్ సినియర్ జట్ల మధ్య జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి కలిసి మెలిసి పెరిగిన స్నేహితులు దూరమవడంతో వారి జ్ఞాపకార్థం స్నేహితులు వారి పేరిట ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందించ దగ్గ విషయమన్నారు. క్రీడా కారులు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని అన్నారు. ఇలాంటి టోర్నమెంట్ లలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ సందర్భంగా మృతి చెందిన సీనియర్ ఫుట్ బాల్ క్రీడాకారుల కుటుంబ సభ్యులకు సన్మానించారు. న్యాయవాది నవీన్ వ్యాఖ్యాత గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నవీన్, రాజా, గిరిబాబు, డ్యాడి, ప్రసాద్, హరినాథ్ రెడ్డి, చిన్న, భాష, చాంద్, విజయ్ పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణాదేవిగా అమ్మవారి దర్శనం



**బండి ఆత్మకూరు సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్) : –** నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం ఉమాదేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి నాగప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు చక్రపాణి తెల్లవారుజామునే అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరణ చేశారు. ఈ వేడుకల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వహణ అధికారి వసతి సదుపాయాలు కల్పించారు. భక్తులకు కాశి నాయన ఆశ్రమ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.

# ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులు కీలకం

### - జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఓ.లలిత

### ప్రభాత్ కళాశాలలో ఘనంగా ఫార్మసిస్ట్ దినోత్సవం



జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లలిత సన్మానిస్తున్న దృశ్యం

**బండి ఆత్మకూరు,సెప్టెంబర్ 25,( రిపబ్లిక్ న్యూస్): -** ప్రజారోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకంగా ఉంటుందని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కోఆర్డినేటర్ డాక్టర్ ఓ.లలిత అన్నారు గురువారం అంతర్జాతీయ ఫార్మసిస్టు దినోత్సవాన్ని మండలంలోని ప్రభాత్ జూనియర్, ఫార్మసీ కళాశాలలో చైర్మన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల, కర్నూలు జిల్లాల్లోనీ వైద్య ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఫార్మసిస్టులు, విశ్రాంత ఫార్మసిస్టులు సుమారు 30 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కోఆర్డినేటర్ ఫార్మసిస్ట్ ల సేవలను ప్రశంసించారు. ఫార్మసిస్టులు ఔషధాల పంపిణీతోపాటు ఔషధ పరిశోధనలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తారన్నారు. సమాజ సేవలో ఫార్మసిస్టుల సేవలు ఎంతో అవసరమన్నారు. అనంతరం ప్రభాత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాఘవ సారధి ఫార్మసీ రంగంలో కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాకారం చేసుకునేందుకు ప్రణాళికా బద్ధంగా కష్టపడి పనిచేయాలన్నారు. ఫార్మసిస్ట్ కోఆర్డినేటర్ ఏం.భాస్కర్ మాట్లాడుతూ ఫార్మసిస్టులు కేవలం ఔషధాలు పంపిణీ చేయడమే కాకుండా వాటి వినియోగం, భద్రత, వాటి ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఫార్మసిస్టులు రోగుల ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్యులకు రోగులకు మధ్య వారధిగా నిలుస్తారన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం ఫార్మసిస్టులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కళాశాల సిబ్బంది జగదీష్ శెట్టి,వెంకటేశ్వర్లు, దీప తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ కేసీ కెనాల్ లో ఈతకు వెళ్లిన ఇద్దరు బాలురు గల్లంతు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)** స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లిన ఇద్దరు బాలురు ఈతరాక కేసీ కెనాల్ ప్రవాహంలో కొట్టుకుపోయారు ఇద్దరు బాలురు వడ్డే అశోక్, వయస్సు 13 సం!!లు, తండ్రిబీ వడ్డే రాముడు (లేట్), ఇంటి వాసవి నగర్, ఎస్ ఏ పి క్యాంప్, కర్నూల్ టౌన్ మరియు కొమ్ము ప్రశాంత్, వయస్సు: 12 సం. లు, తండ్రిబీ శివన్న (లేట్), సీతారాం నగర్, కర్నూల్ టౌన్ అను వీరు ఈ రోజు అనగా 25.9.2025 వ తేదీన మధ్యాహ్నము సుమారు 2:00 గంటలప్పుడు వినాయక్ ఘాట్ దగ్గర కె.సి. కెనాల్ నీటిలో ఇతర స్నేహితులతో పాటు నీటిలో ఈదులాడుచూ ఈత సరిగా రాక నీటిలో మునిగి కొట్టుకుని పోయినారు. వీరి ఆచూకీ తెలియరానందున కర్నూల్ 3 టౌన్ పోలీసు స్టేషన్ లో వారి తల్లితండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయడమైనది. వారి ఆచూకీ తెలిసిన యెడల కర్నూల్ 3 టౌన్ %CI: 9121101061, Land No%. 08518-277187 అనే నెంబరుకు తెలుపగలరు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

# నందిగామలో స్వచ్ఛ ఉత్సవ్

## : మొక్క నాటిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)** 2025 స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా, నందిగామ పట్టణంలోని మధిర ఆర్చి రోడ్ వద్ద ఉన్న చిన్న బ్రిడ్జి సమీపంలో 'స్వచ్ఛ ఉత్సవ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, మొక్కను నాటి పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా మున్సిపల్ అధికారులు, చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, ప్రజా ప్రతినిధులు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా బ్రిడ్జి పరిసరాల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ:స్వచ్ఛత మన జీవితంలో భాగంగా మారాలి. మనమంతా కలిసి పర్యావరణాన్ని రక్షించాలి. మొక్కలు నాటి ఆక్సిజన్ పెంపొందించి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలి," అని పిలుపునిచ్చారు. ఇది స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాల సాధనలో భాగంగా నందిగామ పట్టణం తీసుకున్న ఒక మంచి అడుగుగా గుర్తించబడింది. ఎమ్మెల్యే ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో నిర్వహించాలి అంటూ ప్రజలకు సూచించారు.

## శ్రీరాంపురం సచివాలయం లో

# స్వస్తి నారీ పరివార్ అభియాన్





**కాకినాడ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్25, (రిపబ్లిక్ న్యూస్)**

కాకినాడ జిల్లా యు, కొత్తపల్లి మండలం, శ్రీరాంపురం గ్రామ ససివాలయం వద్ద జిల్లా వైద్య ఆరోగ్య కార్యదర్శి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు అందులో భాగంగా డాక్టర్ రీఛార్జ్ చర్మ మాట్లాడుతూ మహిళలకు రక్త పరీక్షలు క్యాన్సర్ పై అవగాహన, గర్భిణి బాలింతలకు వైద్య సేవలు అందించుటతోపాటుగా షుగరు, బిపి, కంటి పరీక్షలు, డెంటల్ సమస్యలు అలాగే పై పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు, తదుపరి గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల అనారోగ్యాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుసుమ, పంచాయతీ కార్యదర్శి, సోమేశ్వరరావు, గ్రామ సర్పంచ్, రావి రమేష్, ఎం.ఎల్. హెచ్పి. వరలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్రీశైలం, అన్నవరం దేవస్థానాల తరపున దుర్గమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్25 (రిపబ్లిక్ న్యూస్)** దసరా నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజు అమ్మవారు కాత్యాయనీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం మరియు అన్నవరం ప్రముఖ దేవస్థానాల నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించబడినవి. శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ వేద పండితులతో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించారు. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం తరపున ఆలయ ఈవో వి.సుబ్బారావు, ఏఈవో భాస్కర్ మరియు అర్చక స్వాములు అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలతో పాటు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఇద్దరు దేవస్థానాల అధికారులకు దుర్గగుడి ఈవో శీనా నాయక్ అమ్మవారి చిత్రపటం మరియు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఓ.జి సినిమా విజయోత్సవాల్లో భాగంగా జనసేన నేతల సందడి





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, సెప్టెంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్)**విజయవాడ గాంధీనగర్‌లోని రాజ్ యువరాజ్ థియేటర్‌లో జనసేన పార్టీ నాయకులు, మెగా అభిమానులు, కార్యకర్తలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నటనలో వచ్చిన ఓ.జి చిత్రాన్ని వీక్షించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఓ.జి చిత్రంలో పవన్ కళ్యాణ్ చూపించిన నటన అద్భుతంగా ఉంది. ఈ సినిమా ఆయన సినీ జీవితంలో ఓ మైలురాయిగా నిలవడం ఖాయం," అని అన్నారు. చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రముఖంగా, సినిమా విడుదల సందర్భంగా విజయవాడలోని అదే థియేటర్ వద్ద యునైటెడ్ జనసేన యూకే టీం ఆధ్వర్యం లో పేదలకు తోపుడు బండ్ల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ మరియు సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమా పాల్గొన్నారు. అనంతరం, ఓ.జి సినిమా విజయాన్ని జరుపుకుంటూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ చేసిన సేవలు గొప్పవి:మల్కాజిగిరి ఎంపీఈటెల రాజేందర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం కేంద్రంలో ఇటీవల పదవి విరమణ చేసిన పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షుడు, బీబీపేట్ గ్రామవాసి గుండు లక్ష్మణ్ను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సన్మానించారు. ఎంపీ ఈటెల మాట్లాడుతూ.. విద్యారంగానికి గుండు లక్ష్మణ్ చేసిన సేవలు గొప్పవని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు.



# నందిగామ పట్టణ అభివృద్ధికి సమిష్టి కృషి

## మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం, నందిగామ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగు తున్నాయి. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి "స్వచ్ఛత హి సేవ %-% ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట" కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం నందిగామ నుంచి మధిర వైపు వెళ్లే పెద్ద వంతెన వద్ద నిర్వహించబడింది. కూటమి నేతలతో కలిసి పాల్గొన్న మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ, "పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రధాన రహదారిపై చెత్త వల్ల రాక పోకలకు అంతరాయం కలుగు తోంది. అందరూ కలసికట్టుగా పని చేస్తేనే స్వచ్ఛ నందిగామ సాధ్యమవుతుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, శానిటేషన్ కార్యదర్శులు, మున్సిపల్ కార్మికులు, కూటమి నేతలు తదితరులుపాల్గొన్నారు. గురువారం రోజున, పట్టణ పరిధిలోని పదవ వార్డు అభివృద్ధిలో భాగంగా సిమెంట్ రోడ్లు, కల్వర్టులు మరియు డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కూడా చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొని మాట్లాడారు. "పదో వార్డు అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేసిన శాసనసభ్య రాలు తంగిరాల సౌమ్య కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను," అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్, ఎమినిటీ సెక్రటరీ యోగేంద్ర, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

**అనంతపురం స్పోర్ట్స్, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం వేదికగా ఆర్ డి టి క్రీడా మైదానంలో ఈ నవంబరు 7,8,9 తేదీలలో నిర్వహించనున్న 7 వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు – 2025 నిర్వహించనున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో "7వ రాష్ట్ర స్థాయి రెవిన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవములు %-% 2025" కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఐఏఎస్, ఏ.పి.రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ ఐఏఎస్ తదితరులు ఆవిష్కరించారు. ఏ.పి.ఆర్.ఎస్.ఏ రాష్ట్ర ,అనంతపురం మరియు సత్య సాయి జిల్లాల ప్రోత్సాహంతో రెవెన్యూ డివిజన్ అధికారులు నిర్వహించారు.

**లాటరీ విధానంలో డ్రెస్ కోడ్ ఎంపిక**

రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొనే 26 జిల్లాలు మరియు



సి.సి.ఎల్.ఏ కార్యాలయం మొత్తంగా 27 యూనిట్ల నుండి పాల్గొనే కంటింజెంట్లకు సంబంధించిన డ్రెస్ కోడ్ రంగులను లాటరీ పద్ధతిలో నిర్ణయించి తెలియజేయమన్నారు. ఈ ఉత్సవాలు ఉద్యోగుల్లో స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తి, సాంస్కృతిక విలువలను పెంపొందించడానికి తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ అభిప్రాయం వ్యక్తం చేసారు. బొప్పరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని సెలెక్టెడ్ క్రీడాకారులందరు రాబోయే క్రీడలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పి. రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ ,ఏ.పి.ఆర్.ఎస్.ఏ. రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.సోమశేఖర్, అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారి మరోలా , ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణ రెడ్డి, అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవ నాయుడు, అనంతపురం జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, ఎస్ డి సి, ఎల్ ఏ–హెచ్ ఎన్ ఎస్ ఎస్ మల్లికార్జున, ఎస్ డి సి (కె ఆర్ ఆర్ సి) తిప్పే నాయక్, డి ఎం (సివిల్ సప్లయిస్) రమేష్ రెడ్డి, అనంతపురం మరియు సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఆర్. ఎన్ .దివాకర్ , కే. మధు నాయక్ మరియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# తైక్వాండో క్రీడకారులకు క్రీడా సామాగ్రి వితరణ



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ భవానీ రవికుమార్, ది బోర్డ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సీఈఓ ప్రొఫెసర్ ఎంఎల్ఎస్ దేవకుమార్ క్రీడాకారులకు యూనిఫారాలు, క్రీడా వస్తువులను విరాళంగా అందజేత



జాతీయస్థాయిలో రజత పథకాలను సాధించిన కృష్ణ, కిరణ్, నాని వాధన్ లను రోటరీ క్లబ్ అనంతపురం సెంట్రల్ అధ్యక్షులు గల్లా హర్ష, జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి కె.శాంతరాజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ డా. ఎమ్. మురళి తదితరులు సత్కరించారు



జిల్లా తైక్వాండో సంఘం అనంతపురం ప్రధాన కార్యదర్శి కొడవండ్ల శాంతరాజు

**అనంతపురం స్పోర్ట్స్, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):**
రూరల్ మండల పరిధిలోని కె ఎస్ ఆర్ అర్బన్ సిటీలో గురువారం తైక్వాండో శిక్షణా కేంద్రంలో రోటరీ క్లబ్ తైక్వాండో క్రీడకారులకు క్రీడా సామాగ్రి వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ భవానీ రవికుమార్, ది బోర్డ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సీఈఓ ప్రొఫెసర్ ఎంఎల్ఎస్ దేవకుమార్ హాజరయ్యారు. అనంతరం క్రీడాకారులకు యూనిఫారాలు, క్రీడా వస్తువులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తైక్వాండో శిక్షణ క్రీడాకారులకు రక్షణగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారి ఎదుగుదలకు తైక్వాండో శిక్షణా కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. క్రీడాకారులు కఠోరమైన సాధన చేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఆడేందుకు క్రీడాకారులు కఠోర శ్రమ చేయాలని పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడా రంగాలలో రాణించేందుకు క్రీడాకారులు ముందుండాలని తెలియజేశారు. ఈ క్రీడలను నేర్చుకోవడం వలన గుర్తింపుతో పాటు వివిధ హోదాలలో రాణించవచ్చని తెలిపారు. కె ఎస్ ఆర్ అర్బన్ సిటీలో ఆహ్లాదకరమైన వాతావరణంలో రోటరీ క్లబ్ తైక్వాండో క్రీడకారులకుక్రీడా వస్తువులు విరాళంగా అందజేశారు. అనంతరం క్రీడాకారులు రోటరీ క్లబ్ అనంతపురం సెంట్రల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఎన్ సి సి కాడెట్లకు అభినందన

నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడెట్లు కృష్ణ, కిరణ్, నాని వాధన్ (బి.ఎస్ సి. కంప్యూటర్స్) ఇటీవల ఢిల్లీలో జరిగిన 8 వ అఖిల భారత థాల్ సైనిక్ క్యాంప్‌లో రజత పతకాలను గెలుచుకున్నారు. జాతీయ స్థాయిలో 2 వ స్థానంలో నిలిచారు. వారిని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ డా.ఎమ్.మురళి నిరంతర%శీ%గా ప్రోత్సాహిస్తూ వచ్చారు. పతకాలు సాదించిన కృష్ణ, కిరణ్, నాని వాధన్ లను రోటరీ క్లబ్ అనంతపురం సెంట్రల్ వారు ప్రోత్సాహించి సత్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ భవానీ రవి కుమార్, ది బోర్డ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సిఈఓ ప్రొఫెసర్ ఎంఎల్ఎస్ దేవకుమార్ తదితరులు హాజరై అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అనంతపురం సెంట్రల్ అధ్యక్షులు గల్లా హర్ష, జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి కె.శాంతరాజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ డా. ఎమ్. మురళి, రోటరీ క్లబ్ అనంతపురం సెంట్రల్ సభ్యులు సూర్యనారాయణ , పాండురంగయ్య, న్యాయవాదులు మల్లారెడ్డి, నారాయణరెడ్డి, బెల్లం ప్రపంచం యజమాని తెరీస తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 109వ జయంతి

## కేంద్రీయ విద్యాలయం లో మొక్కలు నాటే కార్యక్రమం

**గుత్తి సెప్టెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ పట్టణ మరియు మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 109 వ జయంతి పురస్కరించుకొని గుత్తి ఆర్ ఎం బి అతిథి గృహంలో ఆయనకు నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళి అర్పించడం జరిగింది అలాగే గుత్తి పట్టణపీఎం కేంద్రీయ విద్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు పాలమూరి చంద్రశేఖర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప అధ్యక్షత వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ డిఎం రంగరాజు మాజీ జిల్లా చేనేత సెల్ కన్వీనర్ కుంటుమల మనోహర్ గారు మాజీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తెగదొడ్డితిమ్మారెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి బాలక



నారాయణరెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి కె.ఎం విరోజు రావు మాజీ పట్టణ అధ్యక్షుడు మూలింటి బాలకృష్ణ పట్టణ కార్యదర్శి ప్రేమ్ కుమార్ జనార్ధన్ మాజీ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి మాజీ పాలమూరి బాబయ్య రాయల్ మైనార్టీ మోర్చ నాయకులు వలిబాష కరీంబాష కిసాన్ మోర్చ మాజి మండల అధ్యక్షుడు రంగస్వామి రెడ్డి మాజి మండల అధ్యక్షుడు రజాపురం మల్లిఖార్జున మహిళా



మోర్చ పట్టణ నాయకురాలు హేమలత గారు మోహన్ రెడ్డి మెదలగు నాయకులు కార్యకర్తలు విధ్యార్ధులు పాల్గోన్నారు.

# ఈనెల 26వ తేదీన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### ఈనెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

### కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ సెప్టెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈనెల 26వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మ , ఈనెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి లను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు కులస్తులు ఇతర కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు సిబ్బంది తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలన్నారు.

# సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో వైభవంగా బోనాల ఉత్సవం





**రాయికల్ పట్టణం సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం సంఘమిత్ర (శివాజీ) యూత్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రంగురంగుల అలంకరణలు, సాంప్రదాయ వేషధారణలతో ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది. భక్తులు ఉత్సాహంగా పాల్గొని దుర్గాదేవి అమ్మవారిని బోనాలతో భక్తిశ్రద్ధలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర (శివాజీ) యూత్ నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు,మహిళలు, భవాని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీ నగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలు



**తాండూరు సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు మున్సిపల్ పరిధిలోనీ గాంధీనగర్ వార్డు నెంబర్ 20 లో బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి.మాజీ కౌన్సిలర్ శ్రీమతి సంగీత ఠాగూర్ ఆధ్వర్యంలో కాలనీ మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మను పూజించి ఆటపాటలతో ఆనంద ఉత్సవాలతో అందరు కలిసిమెలిసి జరుపుకున్నారు

# కేంద్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. గురువారం ఆయన నారాయణఖేడ్లో సమావేశంలో మాట్లాడుతూ.. నిత్యవసర సరుకుల ధరలు, వాహనాల ధరలు, లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ఇంకా పలు వాటిపై జీఎస్టీ తగ్గించి మోడీ ప్రజల మన్ననాలు పొందుతున్నారని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### శ్రీ భవాని సేవా సమితి వారి ఆధ్వర్యంలో

# దుర్గాదేవి శరన్న నవరాత్రుల అన్నదానం



**రాయికల్ పట్టణం,సెప్టెంబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణములోని కటికేవాడలో మేరుసేవా సంఘం శ్రీ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో శరన్నో నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు వర్షంలో లేక్క చేయకుండా ప్రజలు తండోపతండాలుగా వచ్చి అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు కుంకుమ పూజలు అధికంగా మహిళాలు పాల్గొని దేవి కృప పొందారు దాతలా సహకారం బాగా ఉందని అలాగే దేవీ విగ్రహదాత బత్తిని విజయ కీర్తిశేషులు రాజం కుమారుడు బత్తిని నాగరాజు శివకుమార్ లు కాగా శుక్రవారం బోనాల పండుగ శనివారం కుంకుమ పూజ మంగళవారం చండీ హెూమం జరుపుతున్నామని శ్రీ భవాని సేవాసమితి అధ్యక్షులు రాయి జనార్ధన్ తెలిపారు మంగళవారం చండీ హెూమం జరుపుతున్నామని శ్రీ భవాని సేవాసమితి అధ్యక్షులు రాయి జనార్ధన్ తెలిపారు ఈ అన్నదాన కార్యక్రమంలో దుర్గ భక్తులు స్వాములు చాలా సహకరించారాని తెలిపారు ఈకార్యక్రమంలో రాయికల్ పద్మశాలి సేవ సంఘం ప్రధాన కార్యదర్శి కడకు%శీ%ట్ల నరేష్ మేకల జనార్ధన్ బొద్దులా శివకుమార్ పట్టణ ప్రముఖులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దు

### నారాయణ ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్లో డిఎస్పీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని నారాయణ ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ.. గంజాయి, గుట్కాలకు అలవాటు పడి తల్లిదండ్రుల ఆశలు నిరాశ చేస్తున్నారని అన్నారు. అదే క్రమంలో పంట పొలాలలో ఎవరైనా గంజాయి సాగు చేసే సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు జాప్యంగా ఉంచుతామన్నారు.

# సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మ ఆడిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి కలెక్టరేట్లో టి.ఎన్.జి.ఓ.ఎస్ .ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. గురువారం జరిగిన బతుకమ్మ వేడుకలను కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. కలెక్టర్తో పాటు మహిళా ఉద్యోగులు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో అంటూ.. మహిళలు పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు,%ఐచీ+టూ% నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు సమర్పించిన

### బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి




**మెదక్ జిల్లా స్టాపర్ సెప్టెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)**
భారతీయ జనతా పార్టీ మెదక్ పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు సమర్పించిన ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి గారు, మరియు మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు,అదేవిధంగా పాత్రికేయ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ ధరలు తగ్గించడం వల్ల మధ్యతరగతి ప్రజలకు అదేవిధంగా రైతులకు పేదవారికి మేలు జరగాలని ఉద్దేశంతో 28% శాతం ఉన్న జీఎస్టీని 18% శాతానికి 18% శాతం ఉన్న జీఎస్టీని 5% శాతానికి, 12% శాతం ఉన్న జీఎస్టీని 0% శాతం చేస్తూ భారతదేశంలో ఉన్నటువంటి మధ్యతరగతి నిరుపేదలైనటువంటి కుటుంబాలకు నిత్యవసర సరుకులే గాని మరియు బైక్, మరియు కారు వంటి వాహనాలను కొనుక్కోవాలని మధ్యతరగతి వారి కళ సాకారం సహకారం అయిందని వారు చెప్పడం జరిగింది అదేవిధంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ గారి అంత్యోదయ సిద్ధాంతం దేశానికి స్ఫూర్తిదాయకమని, చివరి వ్యక్తి అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గం అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. అదేవిధంగా భారత ప్రధాని నరేంద్రమోడీ గారి జన్మదినోత్సవ పురస్కరించుకొని సేవా పక్షంలో భాగంగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటడం కార్యక్రమాలు మరియు కులవృత్తుల వారిని సన్మానించడం కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి గారు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ రాజేందర్ గారు జిల్లా కార్యదర్శులు కల్కి నాగరాజు బాదే బాలరాజు బిక్షపతి గారు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్లు %మీచీ% రెడ్డి గారు నల్లాల విజయ్ కుమార్ గారు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ కిసాన్ మోర్చా జిల్లా ఇంచార్జ్ తుమ్మేటి వెంకట్ రెడ్డి గారు కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఏసీ రెడ్డి పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

# తెలంగాణ నూతన మద్యం పాలసీ లాటరీ ద్వారా మద్యం షాపులను ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్



**మెదక్ సెప్టెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)**
(2025-27 )లో భాగంగా జిల్లాలో 49 మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ, ఎస్టీ మరియు బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ, ఎస్టీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో బీసీ గౌడ సామాజిక వర్గానికి ( 09), ఎస్సీ సామాజిక వర్గానికి (06), ఎస్టీ సామజిక వర్గానికి ( 01)లాటరీ ద్వారా మద్యం షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు పూర్తి గెజిట్ రేపు ఇవ్వడం జరుగుతుందని అన్నారుమిగతా 33 షాపులు ఓపెన్ క్యాటగిరిలో ఉంచడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాసరావు జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి విజయలక్ష్మి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీష్ జిల్లా ఎస్టీ అభివృద్ధి అధికారి నీలిమ మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి



**చౌడేపల్లి సెప్టెంబరు 25 రిపబ్లిక్ న్యూస్**
శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా అవతరించారు భక్తులను అలరించారు ఉదయాన్నే ఆలయంలో వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. అనంతరం యోగసాలలో పలు హెూమాలు నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అలంకరణకు తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి, సుగుణ, పుంగనూరు చెందిన శివకుమార్ ,ధనలక్ష్మి, బోయకొండకు చెందిన ప్రసాద్ నాయుడు ,పూజిత, బి.కొత్తకోటకు చెందిన సాయి, నిరంజన్, సకల శ్రీకాంత్, శ్రీదేవి, చిక్కబల్లాపూర్ నారాయణస్వామి, లక్ష్మీదేవిమ్మ, బెంగళూరు రామోజీ గౌడ ,మంజుల లు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉభయ దారులతో హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు. వారికి ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అమ్మవారి ప్రతిమ తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# అష్టలక్ష్మి దేవాలయంలో కొనసాగుతున్న దసరా నవరాత్రి వేడుకలు..

### గజ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు...



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
కోరుట్ల పట్టణ ఆదర్శ్ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో తేదీ 22 9 2025 నుండి అక్టోబర్ తేదీ 02 10 2025 వరకు నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఉత్సవమూర్తులకు నవగ్రహ దోష నివారణకు నవధాన్యాలతో అభిషేకం నిర్వహించారు అనంతరం శ్రీ సూక్తం లక్ష్మీ హెూమం సముద్రాల శ్రీరామా చార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఇట్టి హెూమంలో పాల్గొన్న వారికి వ్యాపార అభివృద్ధి కుటుంబ సమస్యలు మానసిక చింతలు తీరి సుఖసంతోషాలు కలుగుతాయన్నారు గజ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చేందుకు పట్టణ పురవీధుల గుండా వేంచేగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు ఇట్టి స్వామి వారిని దర్శించుకుంటే శక్తి బలప్రాప్తి లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ ఇల్లెందుల వెంకట్రాములు పడాల వెంకటేశ్వరరావు చౌటుకురి అంజయ్య చిలుక గంగాధర్ భూమయ్య మహేష్ ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పేరంబదూరి శ్రీనివాసచారి యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు శ్రీకాంతాచార్యులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# స్వస్త్ నారీ సశక్తి పరివార్

### అభియాన్ ఆరోగ్య శిబిరం మహిళలకు ఎంతో ఉపయోగకరం - డాక్టర్ ప్రత్యూష

### ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్త తీసుకోవడం వలన వ్యాధులు ముందుగా గుర్తించవచ్చు - ఎంపీడీవో లతీఫ్ ఖాన్






**రామసముద్రం సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)** స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరంలో డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో రామసముద్రం సచివాలయం-2 దగ్గర అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు కలిసి అక్కడికి వచ్చినటువంటి మహిళలకు,బాలికలకు రాబోవు వ్యాధుల గురించి మరియు పరిశుభ్రత పరిష్కారానికి సంబంధించిన సమాచారం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. మహిళలందరికీ పరీక్షల నిర్వహించి వారి వ్యాధికి తగిన మందులు సరఫరా చేయడం కూడా జరిగింది.అంతేకాకుండా రక్తహీనత గురించి రక్తపోటు మధుమేహం మరియు క్యాన్సర్ వంటి వ్యాధులు గురించి కూడా ముందు జాగ్రత్తగా తగు జాగ్రత్తలు ఏ విధంగా తీసుకోవాలి అని కూడా అందరికీ సూచించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు సమయానికి టీకాలు వేసుకోవడం వల్ల పుట్టబోవు పిల్లలకు,జన్మించిన పిల్లలకు కలిగే ప్రయోజనాలు తెలియజేస్తూ, సరైన పోషకాహారలోపాన్ని గుర్తించి పిల్లలలో ఎదుగుదల సరైన రీతిలో ఉంటుందని వారికి అవగాహన కల్పించడం కూడా జరిగింది.ఈ అవగాహన సదస్సులో అక్కడకు విచ్చేసినటువంటి మహిళలకు ఉన్నటువంటి సందేహాలను కూడా డాక్టర్ గారి సమక్షంలో సందేహాలను తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లతీఫ్ ఖాన్,డాక్టర్ ప్రత్యూష,ఏఎన్ఎంలు,ఎం ఎల్ హెచ్ పి ఎస్,ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# విజయవాడ ఉత్సవ్-2025: 'వన్ సిటీ వన్ సెలబ్రేషన్'లో ఘనంగా దసరా నవరాత్రుల వేడుకలు




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, సెప్టెంబర్ 25:(రిపబ్లిక్ న్యూస్)**విజయవాడ ఉత్సవ్-2025 లో భాగంగా 'వన్ సిటీ వన్ సెలబ్రేషన్' శీర్షికతో సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని ఘంటసాల మ్యూజిక్ కళాశాలలో నేడు జరిగిన దసరా నవరాత్రుల ప్రత్యేక కార్యక్రమా లను రాష్ట్ర ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు.కళాకారులకు ఘన సన్మానంకార్యక్రమం ప్రారంభంలో చిన్నారులు ఆకట్టుకునే భరతనాట్య ప్రదర్శన ఇచ్చారు. అనంతరం కూచిపూడి కళాకారుడు రవి భాను ప్రకాష్ బృందం వినూత్నంగా రూపొందించిన 'మోహిని- బస్మాసుర హస్తం' నృత్య రూపకం, కాకినాడకు చెందిన అనపర్తి లోవరాజు ప్రదర్శించిన తోలుబొమ్మలాట, ప్రత్యేక మ్యాజిక్ షో ప్రేక్షకులను అలరించాయి. ఈ అన్ని కార్యక్రమాలను ఎమ్మెల్యే ఆసక్తిగా వీక్షించి, పాల్గొన్న ప్రతి కళాకారునికి శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి సన్మానించారు.బొండా ఉమా ప్రసంగం:ఈ సందర్భంగా మాట్లాడిన బొండా ఉమా మాట్లాడుతూ:г "నవ్యాంధ్రప్రదేశ్లోని కళాకారులకు, కళారూపాలకు, కళా ప్రేమికులకు అభివృద్ధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో నవరాత్రులను పురస్కరించుకొని ఈ ఉత్సవాలను ఏర్పాటు చేశాం. విజయవాడ నగరంలోని పలు ప్రదేశాల్లో %-% ఘంటసాల మ్యూజిక్ కళాశాల, తుమ్మలపల్లి కళాక్షేత్రం, భవానిపురం పున్నమి ఘాటు, గొల్లపూడి యాడ్, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో %-% ప్రతి రోజూ సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 10:30 వరకు విభిన్న కళా ప్రదర్శనలతో నగరాన్ని కళా మయంగా మార్చుతున్నాం," అని తెలిపారు.

# కేశవపట్నం లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం.

## 82 ద్విచక్ర వాహనాలు, 18 ఆటోలు,1 మాక్స్ స్వాధీనం.

## ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వహణ - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**ఆదిలాబాద్**

ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఉదయం ఐదు గంటల నుండి 160 మంది సిబ్బందితో ఉట్నూర్ అడిషనల్ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 82 ద్విచక్ర వాహనాలు, 18 ఆటోలు, ఒక మ్యాక్స్ వాహనం తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా నార్కోటిక్ డాగ్ రోమా సహాయంతో గంజాయి కై తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇచ్చోడ మండలంలోని కేశవపట్నం గ్రామానికి చేరుకోని ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, మొదటగా గ్రామాన్ని అధికారులతో కలిసి తిరిగి విద్యార్థులకు చదువుపై ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తల్లిదండ్రులు యువతకు చదువుకునేలా ప్రోత్సహించాలని, చదువు వలన భవిష్యత్తు, మంచి పేరు లభిస్తాయని సూచించారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. ఒకే గ్రామం



నుండి గత ఐదు సంవత్సరాలలో 90 కేసులు నమోదు అయ్యాయని, ఇక నుండి సన్మార్గంలో వెళ్లాలని సూచించారు. గ్రామంలో నమోదైన రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లను పరిశీలించడం జరుగుతుందని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనని వారిపై ఒక సంవత్సరం పాటు పరిశీలించి రౌడీ షీట్లను, సస్పెక్ట్ షీట్లను ఎత్తివేయడం జరుగుతుందని తెలిపారు. అక్రమంగా కలప రవాణాను, చెట్లను నరికి వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఉండాలని ఎలాంటి గృహహింస చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈవిటీజింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, ఇచ్చోడ సిఐ బండారి రాజు, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఎస్సైలు వి పురుషోత్తం, వి సాయన్న, ఎల్ శ్రీకాంత్, ఇమ్రాన్, డి రాధిక, పూజ, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంతవరకు అహుడా అనుమతి లేని ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలి

## జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):**

నగరంలోని అహుడా కార్యాలయంలో గురువారం అహుడాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అహుడా చైర్మన్ టిసి.వరుణ్, జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంతవరకు అహుడా అనుమతి లేని ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలన్నారు. అనుమతి లేని లేఅవుట్లు రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు అక్టోబర్ 23వ తేదీ చివరి తేదీ అని, ఆలోపు రెగ్యులరైజేషన్ చేసుకోవాలన్నారు. ఎంఐజి లేఔట్లలో పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ వారిని ఆదేశించారు. ప్రతి గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నగరంలోని అహుడా కార్యాలయంలో లేఅవుట్ అనుమతులు, బిల్డింగ్ అనుమతులు, ఎల్ఆర్ఎస్, ఎంఐజి సమస్యలపై అర్జీలు అందజేయవచ్చని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అహుడా సెక్రెటరీ జి.రామకృష్ణారెడ్డి, ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఈ సదానందం సేవలను మరింత ముందుకు తీసుకుపోవాలి

## రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జంగిలి శశికాంత్ రెడ్డి

**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల్ జిల్లా రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రికి మా తండ్రిగారైన డాక్టర్ బి ఈ సదానందం గత 25 సంవత్సరాల క్రితం ఈ ఆస్పత్రిలో డాక్టర్లుగా పనిచేశాడని ఆ అభిమానం తో అస్పత్రిని పూర్తి వసతులు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తూ ప్రభుత్వ వైద్య సేవలు సామాన్య ప్రజలకు అందించాలని రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు ఉండి కూడా ప్రజలు అస్పత్రికి రాకపోవడం శోచనీయమని రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జంగిలి శశికాంత్ రెడ్డి తెలిపారు నేను ధర్మపురి ఆసుపత్రిలో డాక్టర్ కానీ రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ గా డిప్యూటేషన్ పైవచ్చానని ఈ సందర్భంగా తెలిపారు గతంలో కన్నా మెరుగైన వైద్యం అందిస్తున్నామని సమయానికి డాక్టర్లు కూడా ఉంటున్నారని ప్రజలు ఏ చిన్న వ్యాధులు ఉన్న మా ఆస్పత్రి లో డాక్టర్లు ఉన్నారని దాదాపు రోజు 200 మంది పేషెంట్స్ వస్తున్నారని ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు పేషెంట్స్ గుర్తించాలని అనవసరంగా డబ్బులు వేస్ట్ చేయవద్దని ప్రభుత్వ హాస్పిటల్లో మందులు నాణ్యంగా దొరుకుతాయి అని మీరు అనుకున్నట్టు మందులు మంచిగా పనిచేయవని అనుకోవద్దని



పిల్లలు పెద్దలకు ప్రభుత్వం అన్ని ఉచితంగా సమర్పిస్తున్న మీరు వాడుకలోకి తీసుకురాకపోవడం శోచనీయమని డాక్టర్ శశికాంత్ రెడ్డి అన్నారు ఎలాంటి కేసులు అయినా అత్యవసరంగా చికిత్సలు అందిస్తున్నామని 24 గంటలు డాక్టర్లు కూడా ఉంటున్నారు కుక్కలు కోతులు ఎలాంటి విష జంతువులైన వాటికి మందులు ఉన్నాయని అవి వినియోగించుకోవాలని హితవు ఫలికాడు



వైద్య విధాణ పరిషత్ గా ఏర్పడిన ఆసుపత్రి లో వసతులు లేవని ఆసుపత్రిలో మా పై అధికారి జగిత్యాల్లో మా అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ రామకృష్ణా ఉంటాడని వసతుల గురించి ప్రతి విషయాన్ని ఆయనకు వివరిస్తున్నామని ఏవిభాగం లోనైనా డాక్టర్లు కాని నర్సులుకాని కిందిస్థాయి సిబ్బంది పేషెంట్స్ కు అను కూలించకుంటే మాకు తెలపాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఇదిలా ఉండగా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య విధాన పరిషత్ గా మారిన నుండి 25 నెలలు గడుస్తున్న వైద్య విధాన పరిషత్ కు చైర్మన్గా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వ్యవరస్తూన్నారని కానీ ఆస్పత్రి అభివృద్ధిలో ఎలాంటి పురోగతి లేదు ఇంతవరకు హాస్పిటల్లో ఎక్రా మిషన్ కూడా లేదు కనీస అవసరాలు తీర్చడానికి డాక్టర్ గా వ్యవహరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఈ విషయంలో వెనుక పడ్డాడు ఇప్పటికైనా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి రావాల్సిన పరికరాలు విషయమైన డాక్టర్లా విషయమైన సమకూర్చాలని రాయికల్ మండల ప్రజలు కోరుతున్నారు

అలాగే వర్షంలో ఆస్పత్రి మొత్తం వురుస్తుందని వెంటనే మరమ్మాత్తులు చేయించాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మండలప్రజలు కోరుతున్నారు

# చిన్నారి ఆడుకుంటూ వేడిపాల పాత్ర లో పడి మృతి



**అనంతపురం శింగనమల, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):**బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు వద్ద అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏడాదిన్నర చిన్నారి ఆడుకుంటూ వేడి పాల పాత్ర లోకి పడి మృతి చెందింది. సేవా సుప్రీం ఏజెన్సీ కింద పాఠశాలలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కృష్ణవేణి కుమార్తె 17 నెలల అక్షిత ఆడుకుంటూ కిచెన్‌లోకి వెళ్లింది. విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన వేడి పాలను చల్లార్చడం కోసం ఫ్యాన్ కింద డేక్షలో పెట్టిన పాలల్లోకి ప్రమాదవశాత్తూ పడి శరీరం మొత్తం కాలిపోయింది. కుమార్తె అక్షిత అరుపులు విని వెంటనే తల్లి వచ్చి వేడిపాల గిన్నెలో నుంచి కుమార్తెను బయటకు తీసింది. శరీరం కాలిపోవడంతో కుమార్తె అక్షిత అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. అక్షిత మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వంటశాల వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొత్తం ఘటన సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రయోజనం ఎంతో దరఖాస్తులే లేవు

## జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం (ఎన్ఎఫ్ బీఎస్ ) పై అవగాహన లేమి

## భర్త చనిపోతే భార్యకు రూ 20 వేలు అందించే పథకం -2017 నుండి ఒక్క దరఖాస్తు లేదు

## అవగాహన కలిపించని తహసీల్దార్ కార్యాలయం




**బషీరాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజా రిపబ్లిక్ )** ఆదాయం సంపాదించే కుటుంబ యజమాని అనుకోకుండా మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడుతుంది. అలాంటి కుటుంబాలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం(ఎన్ ఎఫ్ బీ ఎస్) కింద రూ 20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుంది. 2017లో ఈ పథకం అమల్లోకి వచ్చింది గత ఏడు సంవత్సరాలుగా బషీరాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో ఒక దరఖాస్తు కూడా రాలేదు అంటే ఈ పథకం పైన ప్రజలకు అధికారులు ఎంత మొత్తంలో అవగాహన కల్పించారనేది ఇట్టే అర్థమవుతుంది. ప్రజల్లో అవగాహన లేని కారణంగా లబ్ధిదారులు ఎవరు కూడా లబ్ధి పొందలేకపోయారు. కనీసం బషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం వారు కూడా ఈ పథకంపై అవగాహన కల్పించలేదంటే ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ, మండల స్థాయిలో అధికార యంత్రాంగం అవగాహన కల్పించలేకపోవడం వల్ల అర్హులైన వారిలో చాలామంది ప్రయోజనం పొందలేకపోతున్నారు. ఇప్పటికైనా బషీరాబాద్ తహసిల్దార్ కార్యాలయం వారు ఈ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా ప్రజలు కోరుచున్నారు.

### దరఖాస్తులు చేసుకునే విధానం

- గ్రామీణ మండల ప్రాంతాల్లోని రైతు కూలీలు, దారిద్ర రేఖకు దిగువ ఉన్నవారు ఈ పథకం కింద లబ్ధికి అర్హులు
- మరణించిన వారి వయసు 18 నుండి 60 సం లోపు ఉండాలి
- కుటుంబ పెద్ద సాధారణ, ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబ సభ్యులు రెండేళ్లలోపు దరఖాస్తు చేసుకోవచ్చు
- మరణ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డులు, బ్యాంకు ఖాతా కుటుంబ సభ్యుల వివరాలతో తహసిల్దార్ కు సమర్పించాలి.
- దరఖాస్తులు ఐకెపి లేదా రెవెన్యూ సిబ్బంది విచారించిన అనంతరం ఆర్డీవోకు పంపుతారు. ఆర్డీవో ధ్రువీకరించాక నిధులను విడుదల చేయాలని కోరుతూ సెర్ఫ్ సీఈఓ కు పంపుతారు



- సీఈఓ అనుమతితో లబ్ధిదారుల ఖాతాలో రూ 20వేలు జమవుతాయి

### 8 సంవత్సరాల నుండి ఒక్క దరఖాస్తు లేదు

2017 లో అమలు లోకి వచ్చిన ఈ పథకం క్రింద బషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం లో ఒక్క దరఖాస్తు లేదు. తహసిల్దార్ కార్యాలయం వారు గ్రామ మండల స్థాయిలో ప్రజలకు ఈ పథకం గురించి వివరించి అవగాహన కల్పించాల్సిందిగా బషీరాబాద్ మండల ప్రజలు కోరుచున్నారు మండల కేంద్రంలో ఈ పథకం కి సంబంధించిన సమాచారం అందించే హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేస్తే ప్రజలకు అవగాహన కలిగి ఈ పథకం వల్ల లబ్ధి దారులు లబ్ధి పొందుతారు.

# నాలా పనులు పూర్తి చేయండి

## లేదంటే మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం:కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,**
**సెప్టెంబర్ 26రిపబ్లిక్ న్యూస్**



కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో నాలాను పరిశీలించారు. నాలా పక్కనే ఉన్న ఇల్లు కూలిపోవడంతో దానిని కూడా పరిశీలించారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, నాలాల పక్కన ఉన్న ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోవాలని సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినా అధికారులు పనులను మాత్రం మూడేళ్లయిన పూర్తి చేయకపోవడంపై మండిపడ్డారు. నాలాను కబ్జా చేస్తున్న అధికారులు చూస్తూ ఊరుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వెంటనే ఖబ్జాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిధులున్నా పనులు చేయకపోగా నాలా స్థలాలు ఖబ్జా అవుతుంటే కూడా పట్టించుకోకపోవడం ఏమిటని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

**జోనల్ కమీషనర్ కి కలిసిన ఎమ్మెల్యేమాధవరం కృష్ణారావు**

నాలా నిర్మాణ పనులను పూర్తి చేయకపోతే వచ్చే నెల 10 న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జోనల్ కమిషనర్ కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం హయాంలో పనులను, నిధులను మంజూరు చేసినా ఇంతవరకు పనులను పూర్తి చేయడం లేదని తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లాపూర్ డివిజన్, బాలాజీనగర్ డివిజన్, బాలనగర్, ఫతే నగర్ డివిజన్లలో నాలా రిటైనింగ్ వాల్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం విడాలని అన్నారు. పలువురు కాలనీ వాసులతో ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ తో చర్చించారు.

# శాలివాహన డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

## ఆకట్టుకున్న విద్యార్థుల ఆటపాటలు, బతుకమ్మ అలంకరణ








**తాండూరు, సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**

తాండూరు పట్టణంలోని శాలివాన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. గురువారం కళాశాల కరస్పాండెంట్ మోముల మాణిక్యం, ప్రిన్సిపల్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ వేడుకలలో భారీ ఎత్తులో బతుకమ్మను ప్రత్యేక పూలతో ముస్తాబు చేసి ప్రతిష్టించారు. పండితుల మంత్రాల మధ్య బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థులు చప్పట్లతో బతుకమ్మ ఆటపాటలతో ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రత్యేకంగా కోలాటం బతుకమ్మ పాటలు అందర్నీ అలరింప చేశాయి. ఈ వేడుకకు తాండూరు పట్టణ ఎస్ ఐ పుష్పలతారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేదికపై ఆమె మాట్లాడుతూ..నేటి సమాజంలో పోటీ తత్వం ఎక్కువగా ఉందని అన్నారు విద్యార్థులు బాగా కష్టపడి ఆ పోటీని అధిగమించి జాబులు సంపాదించాలని అన్నారు. ఒకప్పుడు ఇదే వేదిక కింద ఉన్న నేను ఇప్పుడు జాబ్ సంపాదించి వేదికపైకి వచ్చానని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ల పై మక్కువ తగ్గించుకోవాలని సెల్ఫోన్లకు దూరంగా ఉండి తమ లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు అధిగమించాలని అన్నారు. ఏ విద్యార్థి కూడా పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కవదని జాబులు సంపాదించి జీవితంలో స్థిరపడాలని అన్నారు. అనంతరం మంచిగా ప్రదర్శన ఇచ్చిన ఎస్సై చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ఎస్సైకి కళాశాల తరఫునుంచి సత్కరించారు.అనంతరం కోకట్ కాగ్న నదిలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరత్ చంద్ర,డైరెక్టర్లు వీరేందర్ , నాగారం మల్లేశం, బసంత్ ,రాధమ్మ , అకాడమిక్ డైరెక్టర్ సిద్ధి లింగయ్య, అధ్యాపకులు విద్యార్థులు తదితరులున్నారు

# శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ





**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా నూతన ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన సునీల్ షెరాన్ గురువారం నంద్యాల జిల్లాలో గల మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికి ఆలయం వద్దకు రాగానే ఆలయ వేద పండితులు, అధికారులు జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఆత్మకూరు డిఎస్పి రామాంజీ నాయక్, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# శ్రీశైలం, సున్నిపెంట పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

## జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్





**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని మహా పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లు (శ్రీశైలం, సున్నిపెంట) పోలీస్ స్టేషన్లను గురువారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్ల నందుగల రిసెప్షన్ కౌంటర్, లాకప్ గదులు పలు రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు రికార్డులు అప్డేట్లో ఉంచుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులు నిర్భయంగా వారి సమస్యలను తెలియజేసే వాతావరణం కల్పించడంతోపాటు వారితో మర్యాదగా వ్యవహరించి ఓపికతో వారి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించేందుకు కృషి చేయాలి. శ్రీశైలం ఆలయ పరిసర ప్రాంతాలు నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉండేలా, గుడి పరిసరాలలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలి. శ్రీశైలంనకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దైవదర్శనం నిమిత్తం ప్రతిరోజు వస్తూ వెళ్తూ ఉంటారు కాబట్టి భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక దృష్టి ఉంచి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వాటికి అడ్డుపెట్టవేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల విషయంలో ప్రత్యేక దృష్టి ఉంచి దర్యాప్తు విషయంలోనూ మరియు నేరస్తులను కనుగొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి. శ్రీశైలం నందు జరుగు ఉత్సవాల , ఊరేగింపులు పండుగల సందర్భాలలో ప్రతిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలని ఆదేశించారు. విఐపి, వివిఐపిలు దర్శన నిమిత్తం వచ్చినప్పుడు భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రోటోకాల్ నిబంధనల పాటించాలి. ప్రతిరోజు విజిబుల్ పోల్ సింగ్ నిర్వహిస్తూ గంజాయి ,మద్యం అక్రమ రవాణా జరగకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచాలి. స్టేషన్ల పరిధిలలో గల రౌడీ షీటర్లు, నేరచరిత్ర గలవారు, అనుమానితుల మొదలగు వారిపై నిఘా ఉంచి శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా అందరూ పనిచేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీశైల మహా పుణ్యక్షేత్రం నందు కొలువుతీరిన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ తనిఖీలలో ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

## చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్‌బిన్లలో వేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 25,(ప్రజా రిపబ్లిక్):** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల పట్టణం దేవనగర్ లోని సాంఘిక సంక్షేమ శాఖ (ఎస్సీ) బాలుర వసతి గృహం-1లో "ఏక్ దిన్...ఏక్ గంట...ఏక్ సాత్" స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శ్రమదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం %-% 2025లో భాగంగా జిల్లా వ్యాప్తంగా శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వసతి గృహ ప్రాంగణాన్ని శుభ్రపరచి విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించామని తెలిపారు. జిల్లాలో సోషల్ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ కలిపి మొత్తం 108 ఉన్నాయని, వీటన్నిటిలో కూడా ఇలాంటి శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్య రక్షణ సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా శానిటేషన్ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం ఒక గంట సమయం కేటాయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని చెప్పారు. అలాగే కొంతమంది తమ ఇళ్లను శుభ్రంగా ఉంచుకుని చెత్తను రోడ్లపై వేస్తున్నారని, అది మంచిపద్ధతి కాదని, అందరూ చెత్తను ఖచ్చితంగా డస్ట్‌బిన్లలో వేసే అలవాటు చేసుకోవాలని సూచించారు. చెత్తను శాస్త్రీయ పద్ధతిలో వాడుక ఎరువులుగా మార్చి రైతులకు అందజేస్తామని, కాబట్టి ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. అనంతరం వసతి గృహంలోని గదులను శుభ్రం చేయడం, వంట పాత్రలు, రేషన్ సరుకులు, టాయిలెట్లను పరిశీలించి ముమ్మర పారిశుద్ధ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు సిబ్బందితో పరిశుభ్రం చేయించారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి, వసతి గృహ వార్డెన్లు, మున్సిపల్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించండి

## మాసాంతపు కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయండి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్) సంస్కరణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేది నుండి అమలు చేస్తున్న జిఎస్టీ 2.0 సంస్కరణలు ప్రజలకు ఎంత మేర లాభం చేకూరుస్తున్నాయో తెలియజేయడం కోసం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 19 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలో ప్రముఖ కూడళ్ల వద్ద, మండల స్థాయిలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిఎస్టీ పురోగతి కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో జిల్లా జిఎస్టీ ఛాంపియన్‌గా (నోడల్ అధికారి) జాయింట్ కలెక్టర్, నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులు, డివిజన్ వారీగా ఆర్డీవోలు, మండల వారీగా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వాణిజ్య పన్నుల సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బందిని నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ వివరించారు.మొదటి వారం సెప్టెంబరు 25 నుండి అక్టోబర్ 1 వరకు మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ స్థాయిలో ఆర్పీలు, ఏపిఎంలు, సిసిలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. రెండవ వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్, ర్యాలీల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు, చేనేత శాఖలు వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. మూడవ వారం అక్టోబర్ 9 నుండి 15 వరకు మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా ప్రచారం చేయడంతో పాటు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల పరిధిలో జిఎస్టీ 2.0 పై అవగాహన మేళాలను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. నాలుగవ వారం అక్టోబర్ 16 నుండి 19 వరకు టూరిజం, రవాణా, విద్యుత్ శాఖలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్ జిఎస్టీ 2.0 వల్ల కలిగే లాభాలపై మండల స్థాయి అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్) సంస్కరణలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కమీషనర్ మురళీ మనోహర్, వాణిజ్య పన్నుల శాఖ సహాయ కమీషనర్లు (నంద్యాల డివిజన్) లక్ష్మీనాయక్, హర్ష చందన, డిప్యూటీ సహాయ కమీషనర్లు భువనేశ్వరి, సునీత రెడ్డి, సుదర్శన్, వాణిజ్య పన్నుల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్‌లో తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లలకు మిషన్ వాత్సల్య

## జిల్లాలో 9 మందికి ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్)::** కోవిడ్ మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద పిల్లలకు భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య కార్యక్రమాలను అమలు చేస్తోందని, బాధితుల సాధికారత కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ వాత్సల్య స్కీం ప్రధానమంత్రి పౌర సహాయం మరియు అత్యవసర పరిస్థితులలో ఉపశమనం నిధి (%ఫీ జూ=జూ టశీతీ జష్ట్రఱశ్రీసతీవఅ%) కింద ఆర్థిక సహాయాన్ని పొందిన బాధిత పిల్లలు మరియు వారి సంరక్షకులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. స్త్రీ %-% శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి లీలావతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ మహమ్మారి కారణంగా తల్లిదండ్రులు ఇరువురిని కోల్పోయిన 9 మంది పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని, వీరికి ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం నుండి రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.10 లక్షలు, కలిపి మొత్తం రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందజేయబడిందని తెలిపారు. బాధిత పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్ సాధికారత కోసం మిషన్ వాత్సల్య పథకం కింద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. తల్లిదండ్రులను కోల్పోవడం అనితరసాధ్య లోటు అయినప్పటికీ, కష్టాలను అధిగమించి విద్యలో రాణిస్తే మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని పిల్లలకు ధైర్యం నూరిపోశారు.ఇకపై పిల్లలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా జిల్లా బాలల సంరక్షణ విభాగం లేదా %×జణూ% అధికారులను సంప్రదించాలని సూచించారు. బాధితుల కోసం ప్రభుత్వం అందించే అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, సమాజంలో నిలదొక్కుకొని మంచి ప్రయోజకులుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

**తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి జిల్లా కలెక్టర్**

కోవిడ్ మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి కలుగుతోందని కలెక్టర్ తెలిపారు. నందికొట్కూరు మండలం వడ్డేమాను గ్రామానికి చెందిన పి.రాజుకు రూ.1.50 లక్షల విలువైన వీడియో కెమెరా, గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామానికి చెందిన ఎస్. సబి సుల్తానా బి.ఫార్మసీ చదువుతున్నదని వివరించగా, ఆమె విద్య కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. పాణ్యం మండలం బలపనూరు గ్రామానికి చెందిన సుప్రియ, సూర్యలక్ష్మిలకు గృహ నిర్మాణ నిధులు మంజూరు చేస్తామని, ఆత్మకూరు మండలం నల్లకాల్వ గ్రామానికి చెందిన ఎస్. సౌమ్యకు డిగ్రీ పూర్తి చేసుకునేందుకు పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే మహేష్, మధుసూదన్, వంశీకృష్ణ, ఓబులేసు మొత్తం 9 మంది పిల్లలను పేరుపేరునా పిలిచి వారి పరిస్థితులను తెలుసుకున్న కలెక్టర్, మీకు ఎటువంటి సహాయం అవసరమైనా ఎప్పుడైనా కలెక్టర్ ను సంప్రదించవచ్చన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

# శ్రీ పంచముఖి గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు.



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ కసెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్ అసోసియేషన్ కళ్యాణ మండపం ఆలయంలో నాలుగవ రోజు అమ్మవారు శ్రీ పంచముఖి గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కసిటి కృష్ణమూర్తి కసెట్టి చంద్రశేఖర్ల ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు సాయంత్రం కుంకుమార్చనలు ఆలయ అర్చకులు ఈశ్వర నిఖిలేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరిబాధ్యత

## పరిశుభ్రత తోనే ఆరోగ్యం ఆనందం

## కలెక్టరేట్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమాధాన కార్యక్రమం

## జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్



**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యతని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టలోనే వేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు.గురువారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణంలో స్వచ్ఛతహి సేవ-2025 లో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్ స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి చెత్తాచెదారాన్ని తొలగించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని మన చుట్టూ పక్కల ఉన్న చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కలెక్టరేట్లో ని ప్రతి కార్యాలయంలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించుకుని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.గ్రామాలలో కొంతమంది తమ ఇళ్ల పరిసర ప్రాంతాలలో చెత్త దిబ్బలు ఏర్పాటు చేసుకుంటారని అలా చేయడం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగు, మలేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో అంటురోగాలు ప్రబలకుండా నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు కూడా పరిసరాల పరిశుభ్రత పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.పట్టణంలోని పాఠశాలలు, మసీదులు, చర్చిల వద్ద మెరుగైన పారిశుధ్యం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను వేగవంతం చేయండి

## ప్రగతి సూచికలను 5వ తేదిలోపు నమోదు చేయండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో,సెప్టెంబరు, 25,(రిపబ్లిక్ న్యూస్):** బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సాంకేతిక సమాచార కార్యకలాపాలపై మండల స్థాయి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 50,035 మంది బంగారు కుటుంబాలు నమోదు కాగా, అందులో 33,631 కుటుంబాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా మిగిలిన 16,404 కుటుంబాలను తక్షణమే మార్గదర్శకులతో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రగతి సూచికల నివేదికలను ప్రతి నెల 5వ తేదీ లోపు మండల అధికారులు నమోదు చేసి, 8వ తేదీలోపు జిల్లా అధికారులు అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు. గత ఏడాది అక్టోబర్ నుండి ఇప్పటి వరకు 42,883 ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారా క్లియర్ చేయబడినట్లు వెల్లడించారు. ఇకపై అన్ని ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారానే పంపాలని, ఏ అధికారి వద్దా పెండింగ్ ఉండరాదని తెలిపారు. సెలవు దరఖాస్తులు సైతం ఈ-ఆఫీస్ ద్వారానే సమర్పించాలని సూచించారు.వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటివరకు 2850 ఫిర్యాదులు స్వీకరించగా, 430 తిరస్కరించి, 169 దరఖాస్తులను ఆమోదించామని వివరించారు. ఈ వ్యవస్థపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు డిఎల్డిఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే ఆర్టిజిఎస్ లెన్స్ ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన 123 పారామీటర్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. డ్రోన్ల వినియోగంపై సంబంధిత శాఖలు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఏజెంట్ స్పేస్ కు సంబంధించి ఇప్పటివరకు 4 లక్షల డాక్యుమెంట్లు గూగుల్ యాప్ ద్వారా అప్లోడ్ చేసినట్లు పేర్కొంటూ, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, సిపిఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# మంత్రి నారా లోకేష్ చొరవతో వేగంగా ఉపాధ్యాయ నియామకాలు

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**అనంతపురం కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో చూసిన చొరవతో ఇంత వేగంగా ఉపాధ్యాయ నియామకాలు జరిగాయనీ అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. ఉన్నత చదువు చదువు కోవడమే కాదు అంతటి చదువు చెప్పే ఉపాధ్యాయ స్థానానికి వచ్చిన ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ కర్తవ్య నిర్వహణ చేపట్టి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. అనంతరం వైసీపీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెగా డీఎస్సీని ఆపలేకపోయారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఎద్దేవా చేశారు. అమరావతిలోని సచివాలయం సమీపంలో జరిగిన మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో గురువారం సాయంత్రం అట్టహాసంగా సాగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురు డిఎస్సీకి ఎంపిక కావడంతో వారికి ఎమ్మెల్యే అమిలినేని చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో ప్రతి ఏటా డీఎస్సీ అంటూ ఉద్యోగస్తులను మోసం చేసిందని నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీతో వారి కల సాకారమైందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి మోసం చేశారన్నారు. కనీసం ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ



చేయలేదని విమర్శలు చేశారు. కానీ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కచ్చితంగా ఒక మెగా డీఎస్సీ తోనే మీ ముందుకు వస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే 15 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారన్నారు. కానీ మెగా డీఎస్సీ పూర్తయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో వైసిపి పరోక్షంగా కోర్టు కేసుల ద్వారా అడ్డుకోవాలని చూసిందన్నారు. 150 రోజుల్లో 150 కేసులు వేసిన మెగా డీఎస్సీని ఆపలేకపోయారన్నారు. మంత్రి నారా లోకేష్ డీఎస్సీ పై ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేశారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 15 డీఎస్సీలు జరిగితే టీడీపీ హయాంలోనే 14 జరిగాయన్నారు. టీడీపీ హయాంలో 2 లక్షల మంది టీచర్లను నియమించారంటే విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇస్తున్న ప్రాధాన్యత




ఏంటో అర్థమవుతుందన్నారు. వైసీపీలో లాగా విద్యను రాజకీయం చేయకుండా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక సంస్కరణలతో మార్పులు తీసుకొస్తున్నారన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించేలాగా చర్యలు తీసుకుంటామని.. నవంబర్ లో మరోసారి టెట్ నిర్వహిస్తామని మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటనపై ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హర్షం వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా దసరా శరన్నవరాత్రుల వేడుకలు



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవి రూపంలో దర్శనమిచ్చారు. ముఖ్య అతిథిలుగా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మేయర్ మదమంచి స్వరూప హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు. గురువారం అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర నేతృత్వంలో పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో శరన్నవరాత్రిల వేడుకల్లో భాగంగా 4వ రోజు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మేయర్ మదమంచి స్వరూప ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా అనంతపురం అర్బన్ బ్యాంకు వారు నిర్వహిస్తున్న ఉత్సవాల నిర్వహించడం శుభ పరిణామమని అందులో నన్ను కూడా భాగ్యస్వామ్యం చేయడం నా అదృష్టమని తెలియజేశారు. పాలకవర్గం, సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. బ్యాంకు కేవలం వ్యాపార లావాదేవీలే కాకుండా సంస్కృతిని ఆధ్యాత్మికలని పరిరక్షణలో భాగంగా ఇలాంటి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఆమె కొనియాడారు. మరి ముఖ్యంగా మహిళలకు ప్రత్యేకంగా బంగారు కొనుగోలు కోసం మహాలక్ష్మి పథకం ద్వారా బంగారు కొనుగోలు చేయడానికి బ్యాంక్ అందిస్తున్న సేవలపై ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతి కళా లహరి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్ హరి ప్రసాద్ శిష్య బృందం నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మేయర్ మదమంచి స్వరూప లను అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర్,పాలకవర్గం, సిబ్బంది కలిసి జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్ వద్దేమని అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు గోల్డ్ బాషా చింతా భాస్కర్ రొల్ల భాస్కర్ అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ కార్మికుడి పై అక్రమ కేసుకు నిరసనగా అధికారులను నిర్బంధం చేసిన మున్సిపల్ కార్మికులు

**అనంతపురం కార్పొరేషన్, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుడి పై అక్రమంగా పెట్టిన కేసుకు నిరసనగా,సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నగరపాలక సంస్థలో సూపర్ దే%శీ%టింగ్ ఇంజనీర్ (ఎస్ సి) చాంబర్లో బయిటాయించి కార్మికులు, పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీ డౌన్ డౌన్ అంటూ కార్మికుల పైన వేధింపులు, అక్రమ కేసులు ఆపాలంటూ నినాదాలు చేపట్టారు. ఈ ధర్నాలో సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజ, జిల్లా కోశాధికారి గోపాల్, మున్సిల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఏటీఎం నాగరాజు నాగభూషణ,వారు మాట్లాడుతూ, మున్సిపల్ విభాగంలో కార్మికుల పైన కేసులు పెట్టిన చరిత్ర అనంతపురం మున్సిపాలిటీలో ఎన్నడూ లేదని, ఒక అవినీతిపరుడైన ట్యాప్ ఇన్స్పెక్టర్,చెప్పుడు మాటలు విని, ఎలాంటి విచారణ చేయకుండా కార్మికులపై కేసులు పెడతారా అంటూ మండిపడ్డారు. మున్సిపల్ ఆస్తులను దొంగలించాడా, లేదంటే మున్సిపల్ ఆస్తులు ధ్వంసం చేశాడా, ప్రాణాలని పణంగా పెట్టి,రాత్రింబవళ్లు పనులు చేసి మున్సిపాలిటీకి సేవలు చేస్తే, కార్మికులను కేసులు పెట్టి వేధిస్తారా, ప్రతిరోజు పత్రికల్లో కుంభాలు, కుంభాలు,అధికారుల పైన అవినీతి అక్రమాలు వస్తా ఉంటే ఏమి చర్యలు తీసుకున్నారంటూ నిలదీశారు. ఎంతోమంది మున్సిపల్ అధికారులపై, రాజకీయ నాయకులు,బయట రౌడీ మూకలు దాడులు చేస్తే, వారికి మద్దతుగా,సంఘాలకు అతీతంగా పోరాడి, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకునే అంతవరకు, అధికారులకు మద్దతుగా నిలిచిన వాళ్ళు, మున్సిపల్ కార్మికులని, అలాంటి వారిపై కేసులు పెట్టడానికి మీకు సిగ్గుగా లేదా అంటూ ఆవేదన చెందారు.

### మేము ఎలాంటి కేసులు పెట్టలేదు

ఎస్సీ సమాధానం తెలుపుతూ మేము ఎలాంటి కేసులు పెట్టలేదని, ఎక్కడ తొలగించ లేదంటూ తెలిపారు.



అయితే ఉన్నత స్థాయి అధికారిగా ఉండి తప్పుడు సమాధానం చెప్పదండి అంటూ నాయకులు నిలదీశారు. బుధవారం వన్ టౌన్ సిఐ కార్మికుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి దండించలేదా, బుధవారం అర్ధరాత్రి కార్మికుడిని తొలగించాలని, ఏఈ,డిఈ,ఈఈ, ఎస్సీ, సంతకాలుచేసి, ఫైలు తయారు చేయలేదా,ఎవరికి చెబుతారు మీ తప్పుడు సమాధానాలు అంటూ కార్మికులందరూ ఆగ్రహించారు. మీరు చెప్పే కల్లబొల్లి మాటలు వినడానికి మేము సిద్ధంగా లేమంటూ, ఒక్కసారిగా కమిషనర్ ఛాంబర్ వద్దకు పోయి అక్కడ ధర్నా చేపట్టారు. కార్మికుల ధర్నా వద్దకు వచ్చిన కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులను, తన చాంబర్ వద్దకు పిలిపించి, అసలు ఏమి జరిగింది, పోలీస్ కేసు పెట్టడానికి నాకు తెలియకుండా ఎందుకు పోయారు అంటూ అధికారులను నిలదీశారు. మున్సిపాలిటీలో పనిచేసే పై స్థాయి నుండి కిందిస్థాయి వరకు, ఉద్యోగులు, కార్మికులంతా కుటుంబంగా ఉండాలని తెలిపారు. మన దగ్గర తప్పు జరిగిందంటే విచారించి ఇక్కడే చర్యలు తీసుకోవాలి గానీ, పోలీస్ స్టేషన్ వరకు పోయే అంత తప్పు ఇక్కడ లేదని, పోలీసు అధికారులతో నేను మాట్లాడి కేసు వెనక్కి తీసుకుంటామన్నారు. అయితే భవిష్యత్తులో ఎలాంటి కేసులు కార్మికులపై పెట్టబోమని, దీనికి కారణమైన ట్యాప్



ఇన్స్పెక్టర్ పై విచారణకు కమిటీ వేస్తున్నానని, నాయకులకు, కార్మికులకు కమిషనర్ హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు స్పందిస్తూ, కమిషనర్ పైన గౌరవం ఉందని, ఆయన మాటకు కట్టుబడి ఆందోళన విరమిస్తున్నామంటూ తెలిపారు. భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సెక్షన్ జిల్లా అధ్యక్షులు, మల్లికార్జున, జిల్లా కార్యదర్శి రాయుడు, మున్సిపల్ నగర కార్యదర్సులు తిరుమలేశు, మురళి, నాయకులు బండారి ఎర్రి స్వామి, మహిళా నాయకులు లక్ష్మీనరసమ్మ, మంత్రి వరలక్ష్మి, లక్ష్మి, శివన్న, లక్ష్మీనారాయణ,పెన్నా, రవి కిరణ్, సలీం,సుబ్బిరెడ్డి, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ గారు గాంధీ శిల్ప బజార్‌ను సందర్శించారు





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, సెప్టెంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్)** చేతివృత్తుల అభివృద్ధి కమీషన్ మరియు అపిట్కో సంస్థల కృషిని సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ప్రశంసించారు. స్థానిక మెరిస్టెల్లా కాలేజీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న "గాంధీ శిల్ప బజార్" ను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల నుండి వచ్చిన చేతివృత్తుల కళాకారులు, చేనేత కళాకారుల ఉత్పత్తులను ఆసక్తిగా పరిశీలించారు. ఉత్పత్తుల తయారీపై వారి అనుభవాలను తెలుసుకుంటూ, వారి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తున్నదా అనే అంశాన్ని కూడా తెలుసుకున్నారు.

# ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెగా డీఎస్సీని ఆపలేకపోయారు

**ఇది ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం -డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి -మంత్రి నారా లోకేష్ వలనే ఇంత వేగంగా ప్రక్రియ జరిగిందన్న దగ్గుపాటి**

**అనంతపురం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)** ఎన్ని అడ్డంకులు సృష్టించినా వైసీపీ నాయకులు మెగా డీఎస్సీని ఆపలేకపోయారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అమరావతిలోని సచివాలయం సమీపంలో జరిగిన మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం గురువారం సాయంత్రం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు డిఎస్సీకి ఎంపిక కావడంతో వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఆరేళ్లుగా మెగా డీఎస్సీ కోసం ఎంతోమంది నిరుద్యోగులు వేచి చూస్తున్నారని వారి కల ఇప్పటికి సహకారమైందన్నారు. ప్రభుత్వంలో నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి మోసం చేశారన్నారు. కనీసం ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని విమర్శలు చేశారు. కానీ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్




యువగళం పాదయాత్రలో కచ్చితంగా ఒక మెగా డీఎస్సీ తోనే మీ ముందుకు వస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే 15 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారన్నారు. కానీ మెగా డీఎస్సీ పూర్తయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో వైసిపి పరోక్షంగా కోర్టు కేసుల ద్వారా అడ్డుకోవాలని చూసిందన్నారు. 150 రోజుల్లో 150 కేసులు వేసిన మెగా డీఎస్సీని ఆపలేకపోయారన్నారు. మంత్రి నారా లోకేష్ డీఎస్సీ పై ప్రత్యేక చొరవ తీసుకొని ఈ




ప్రక్రియను పూర్తి చేశారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 15 డీఎస్సీలు జరిగితే టీడీపీ హయాంలోనే 14 జరిగాయన్నారు. టీడీపీ హయాంలో 2 లక్షల మంది టీచర్లను నియమించారంటే విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇస్తున్న ప్రాధాన్యత ఏంటో అర్థమవుతుందన్నారు. వైసీపీలో లాగా విద్యను రాజకీయం చేయకుండా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక సంస్కరణలతో మార్పులు తీసుకొస్తున్నారన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించేలాగా చర్యలు తీసుకుంటామని నవంబర్ లో మరోసారి టెట్ నిర్వహిస్తామని మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటనపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.